# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 29-02-2024 | సంపుటి: 16 సంచిక: 344 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం

**సీఎం పదవికి రాజీనామా చేసిన సుఖ్వీందర్ సుఖూ**



హిమాచల్ ప్రదేశ్,ఫిబ్రవరి28: హిమాచల్ ప్రదేశ్ లో రాజకీయ సంక్షోభం నెలకొంది. సీఎం సుఖ్వీందర్ సుఖూ తన పదవికి రాజీనామా చేశారని వార్తలు వస్తున్నాయి. అటు ఈ పరిణామాలను అనుకూలంగా మిగతా 2లో..

## ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన ఖరారు

**4,5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డిల్లో సభలు**



హైదరాబాద్,ఫిబ్రవరి28: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. రెండ్రోజుల పాటు ఇక్కడ పర్యటిస్తారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. మార్చి 4, 5వ తేదీల్లో ప్రధాని మోదీ రెండు మిగతా 2లో..






## ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

**శాస్త్రవేత్తలను డిఎంకె గౌరవించడం లేదని ఆగ్రహం**

చెన్నై,ఫిబ్రవరి28: తమిళనాడులోని తూత్కుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్ కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకుస్థాపన చేశారు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్థించారు. ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మిగతా 2లో..





## ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో అవకతవకలు

**విచారణకు ఆదేశించిన సిఎం రేవంత్**

**రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్‌లను కలిపేలా రేడియల్ రోడ్స్**

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై సిఎం రేవంత్ సమీక్ష**

హైదరాబాద్,ఫిబ్రవరి28: ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ విషయంలో ఎక్కువ ఆలస్యం చేయకుండా.. వీలైనంత వెంటనే పూర్తి వివరాలు సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థకు రిపోర్ట్ ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్‌పై హెచ్ఎండీఏ మిగతా 2లో..

## పశుసంవర్ధక శాఖలో మరో భారీ స్కామ్

**గొర్రెల స్కాం తరహాలో ఆవుల పంపిణీ స్కామ్**

**3 కోట్ల స్కాం జరిగినట్లు గుర్తించిన అధికారులు**

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్ బందెల రాజశేఖర్

ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 28

తెలంగాణ పశుసంవర్ధక శాఖలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. గొర్రెల స్కామ్ తరహాలో ఆవుల పంపిణీ లో మరో స్కామ్ తాజాగా అధికారులు గుర్తించారు. దాదాపు రూ.3కోట్ల స్కామ్ జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గొర్రెల స్కామ్ లో రూ.2.10 కోట్లు మోసం జరగగా.. ఇప్పటికే నలుగురు నిందితులను గత వారం రోజుల క్రితం ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇక, ఆవుల పంపిణీలోనూ భారీగా అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. రైతులకు బదులు ఇతరుల ఖాతాల్లోకి నిధులు జమా అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఏసీబీ డీజీకి పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు.గొర్రెల పంపిణీలో స్కామ్ చేసిన ముఠానే.. ఆవుల పంపిణీలో నిధులు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. పుంగనూరు సరఫరాదారులను ముఠా మిగతా 2లో..

## ఈడీ ముందు హాజరుకావాల్సిందే

**ఈడీ సమన్లకు వ్యక్తులు తప్పనిసరిగా హాజరుకావాలి**

**సుప్రీం కీలక ఆదేశాలు జారీ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి28: మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూూ%) కింద సమన్లు పొందిన వ్యక్తులు కొనసాగుతున్న దర్యాప్తుకు సహకరించడానికి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు హాజరుకావాల్సిందేనని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలో అక్రమ ఇసుక మిగతా 2లో..

## త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్‌కార్డులు

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి28: పదవులు, అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలతోపాటు ఇతర మిగతా 2లో..







## కమ్యూనిస్టు విప్లవకారులం ఐక్యమవుదాం.. దోపిడి వ్యవస్థ నిర్మూలనకై పోరాడుదాం

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కే రాజన్న

నిర్మల్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి )

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిట్ మహాసభను జయప్రదం చేయాలని బుధవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో వాలు పోస్టర్స్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని వారు అన్నారు, వర్తమాన భారత విప్లవోద్యమం అనేక ఉర్దూడుకులను ఎదుర్కొంట ఎన్నదని సరైన ప్రజా పంధా,రూపుదిద్దుకోవడానికి ప్రప్రాయాస,పడుతుందని మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయింది .అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాలను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆ కృషి కొనసాగింపే ఈ మూడు విప్లవ పార్టీల ఐక్యత అని దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉన్నదని అన్నారు కార్పొరేట్ల దోపిడిని లూటీని వ్యతిరేకంగా పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజల



వ్యతిరేకిస్తుందని సామ్రాజ్యవాదంతో భారతదేశం జూనియర్ పార్టనర్ గా వ్యవహరించడాన్ని దేశ విధాషల్లో సాగిస్తున్న అమానుషమైన మార్కెట్ల లుటికి పోరాటాలకు అండగా నిలిచి ప్రజాస్వామిక హక్కులకై జరిగే పోరాటంలో దృఢంగా నిలబడి పోరాడుతుందని అంతర్జాతీయంగా జరిగే దురాక్రమాలను దారుణాలను నిరసిస్తూ పోరాటం చేస్తుందని ఈ పోరాటాల కొనసాగింపులో ఎన్నో త్యాగాలు చేసింది ఎందరో తమ అమూల్యమైన ప్రాణాలను జీవితాలను విప్లవోద్యమ కోసం అర్పించారని అన్నారు.

దేశం లో ఉన్నా పరిస్థితులను సరైన అవగాహన తో ఉన్నా మూడు విప్లవ పార్టీల ఐక్యం పై మార్చి 3 4 5 యూనిటీ మహాసభలను జరుపుకోవాలని నిర్ణయించుకోవడం జరిగింది ప్రదర్శన బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు మార్చి 3 నా మాహా ప్రదర్శన బహిరంగ సభలో కామ్రేడ్ కెచ్చల రంగయ్య అద్యక్షతన జరిగిన సభ ముఖ్య వక్తగా కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాగూర్ పాటు రంగారావు సభాష్ దేవ్ సంజయ్ సింఘ్వీ దినేష్ గొహైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్, కే లక్ష్మి గంగామణి సరోజన సంధ్య రూప పోసాని తదితరులు పాల్గొన్నారు.

## విజయ హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

నిర్మల్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి )

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన స్కిట్ , డాన్సులు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం పాల్గొని సైన్స్ దినోత్సవ ఆవశ్యకతను మరియు సివి రామన్ కనుగొన్న "రామన్ ఎఫెక్ట్" గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సామ మోహన్ రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

నేరడిగొండ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి):

భారతీయులలో విజ్ఞాన శాస్త్రాన్ని అభివృద్ధి చెందడానికి సివి రామన్ చేసిన కృషికి 28 ఫిబ్రవరి ని జాతీయ సైన్స్ దినోత్సవంగా రామన్ మెగాసేసి ఆవిష్కరణలకు



గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం అనావాయితిగా వస్తుంది, ఈ సందర్భంగా నేరడిగొండ జెడ్ పి ఎస్ ఎస్, లకంపూర్ ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ టీచర్ల ని సన్మానించడం జరిగింది, సైన్స్ టీచర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించుకోవాలని సైన్స్ వల్లనే ప్రపంచం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు సైన్స్ వల్ల ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటారని అదేవిధంగా కొత్త వాటికి సృష్టించే శక్తి సైన్స్ కు మాత్రమే ఉందని ఏపీజే అబ్దుల్ కలాం నిరూపించాడు,అదేవిధంగా భారతీయ శాస్త్రవేత్తలకు మనం ఎప్పటికీ రుణపడి ఉండాలని, మన ఇస్రో నిరూపిస్తూ ఉన్నది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ, లకంపూర్ ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తవక్కల్ పాఠశాలలో ఘనంగా తవక్కల్స్ స్కిల్ డే కార్యక్రమం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:

రామకృష్ణాపూర్ పట్టణంలో తవక్కల్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా తవక్కల్ స్కిల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో





విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అన్ని సబ్జెక్టులు కలిపి దాదాపు 300 వరకు ప్రాజెక్టు మోడల్స్ ని తయారు చేయడం జరిగింది. ప్రతి ప్రాజెక్టుని కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై రాజశేఖర్, తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్, మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యాసాగర్ రెడ్డి, అన్ని వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

మందమర్రి , ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ నేతృత్వంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జమెట్రి బాక్స్ లు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ.. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.



10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు రానున్న పరీక్షా సమయంలో చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఇంకా ఎన్నో విజయాలు అధిరోహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క విద్యార్థికి అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, ఎల్పుల కిరణ్ కుమార్, ఒరుగంటి సురేందర్, సాయి, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్, అష్రాఫ్, నరేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్ఎం కిట్లను విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలి

నిర్మల్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి)

జిల్లాలోని మానసిక వికలాంగ విద్యార్థులకు మంజూరు చేయబడిన టిఎల్ఎం కిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి , ఎన్ ఐ ఈ పి ఐ డి సభ్యుడు శ్యామ్ అధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎన్ ఐ ఈ పి ఐ డి వారి ద్వారా జిల్లాలో గుర్తించబడిన ఎస్సీ, ఎస్టీ కేటగిరీకి చెందిన 15 మంది మానసిక వైకల్య విద్యార్థులకు 15 కిట్లు మంజూరు చేయబడినవని, వాటిని ఈరోజు నిర్మల్ భవిత కేంద్రం నందు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మానసిక వైకల్య విద్యార్థులకు, వారి వయసుల వారీగా నాలుగు రకాల కిట్లు ఉంటాయని, మన జిల్లాకు కిట్టు-1 ఒకటి, కిట్-3 మూడు, కిట్-4 పదకొండు చొప్పున వచ్చినాయని, ఒక్కొక్క కిట్ విలువ రూ. 10,000 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క కిట్ నందు దాదాపు 20 నుండి 25 రకాల వస్తువులు అనగా అభ్యసనకు ఉపయోగించే వివిధ రకాల అభ్యసన సామాగ్రి ఉంటాయని తెలిపారు. ఈ కిట్లను తల్లిదండ్రులు తీసుకెళ్లి, ఇంటి వద్ద వాటిని ఐఈఆర్పిల సహకారంతో, చక్కగా వినియోగించాలని ఆయన సూచించారు.

ఐఈఆర్పిలు కూడా కిట్ లోని వస్తువుల గురించి, వాటిని అభ్యసన కు ఉపయోగించే విధానం గురించి, విద్యార్థుల తల్లిదండ్రులకు చక్కగా అవగాహన కల్పించాలని ఆయన తెలియజేశారు. బీసీ కేటగిరికి చెందిన మానసిక వైకల్య విద్యార్థులకు సంబంధించి కూడా ప్రతిపాదనలు ఎన్ ఐ ఈ పి ఐ డి వారికి పంపించడం జరిగిందని, త్వరలో అవి కూడా మంజూరు అవుతాయని, రాగానే వాటిని కూడా పంపిణి చేస్తామని ఆయన తెలియజేశారు.



శ్యామ్ మాట్లాడుతూ, ఈ కిట్ లు విద్యార్థుల స్థాయి అనుగుణంగా తయారు చేయబడినవని, ఇందులో వివిధ రకాల అభ్యసన సామాగ్రి ఉన్నాయని, వీటి ద్వారా మానసిక వైకల్య విద్యార్థులకు చలన నైపుణ్యాలు, అభ్యసన నైపుణ్యాలు పరిపక్వత పొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్. ప్రవీణ్ కుమార్, నిర్మల్ మండల విద్యాధికారి కస్తూరి శంకర్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచిత్ర, వివిధ మండలాల ఐఆర్పిలు నాగరాజు, రాకేశ్, రవి, నరేశ్, విజయ్, భూమన్న, సంతోష్, లక్ష్మి , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకే షీ టీమ్

### - వెంకటేశ్వర రావు, ఎస్సై చెన్నూరు

ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28(చెన్నూరు)

మహిళల రక్షణ, భద్రతే షీ టీం కర్తవ్యం అని చెన్నూరు ఎస్సై వెంకటేశ్వరరావ్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. ఆకతాయిల నుండి



విద్యార్థినిలకు, మహిళకు ఎలాంటి ఇబ్బంది కలిగినా, ఆన్లైన్ వేదింపులకు పాల్పడినా, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా ధైర్యంగా 6303923700 నెంబరుకు లేదా డయల్ 100కు కాల్ చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున ఎలాంటి అపోహలు లేకుండా సమాచారం అందించాలని వెంకటేశ్వర రావు విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఎర్రయ్య, షీ టీమ్ కానిస్టేబుల్స్ జి. సతీష్, శ్రావన్ కుమార్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంఈవో రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్కెట్ కుర్చీ దక్కేదెవరికో?

- చెన్నూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి బీసీ సమాజిక వర్గానికి కేటాయించడంతో నెలకొన్న ఉత్కంఠ
- ఛైర్మన్ పదవికై పాకులాడుతున్న చెన్నూరు కాంగ్రెస్ మండల నాయకులు
- పార్టీ కోసం కృషి చేసిన వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలంటూ ఎమ్మెల్యేకి కార్యకర్తల రిక్వెస్టులు

ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28(చెన్నూరు)

చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ సమాజిక వర్గానికి కేటాయించడంతో మండల స్థాయి బీసీ నాయకుల్లో తీవ్ర పోటీ నెలకొంది. ఒకరు గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న మండలాద్యక్షుడు ముత్యాల బాపాగౌడ్ కాగా మరొకరు మాజీ మండలద్యక్షుడు గజ్జల అంకాగౌడ్ పేర్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ఇప్పటికే వారి క్యాడర్లుతో కలసి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్చీ తనకే దక్కేలా చూడాలని ఒకకరికొకరు పోటీ పడుతూ, పలువురు బడా నేతలతో సైతం మంథనాలు జరుపుతున్నట్లు స్థానికంగా చర్చనీయంశంగా మారింది. మాజీ మండలాద్యక్షుడు గజ్జల అంకాగౌడ్ పలు పార్టీ కార్యకలాపాల్లో అనవర జోక్యం చేసుకొని మండలాధ్యక్ష పదవి కోల్పోగా, అప్పట్లో పార్టీలో తీవ్ర కలకలం రేకెత్తించింది. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మండల పార్టీ పగ్గాలు ముత్యాల బాపాగౌడ్ చేతికి అందించగా, మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలతో సమన్వయం పాటిస్తూ, అసెంబ్లీ ఎన్నికలలో సైతం వివేక్ గెలుపుకై కృషి చేసి ఎమ్మెల్యే గడ్డం వివేక్ మన్ననలు పొందారు.






మండల భాద్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే చల్లా చెదురైన పార్టీ కార్యకర్తలను ఏకం చేసి అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమన్ బెదిరింపులకు లొంగకుండా అడుగడునా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తనదైన ముద్ర వేసుకున్నారని కార్యకర్తలు చర్చిస్తూ, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గజ్జల అంకాగౌడ్ కు కాకుండా పార్టీ కోసం కృషి చేసిన ముత్యాల బాపాగౌడ్ కే ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీకి ఇద్దరు వ్యక్తులు కీలకమే అయినప్పటికీ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఎవరి వైపు మొగ్గు చూపుతారో అని స్థానికుల్లోనూ, కార్యకర్తల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంటోంటుంది. మార్కెట్ కుర్చీ దక్కెదెవరికో చూడాలి మరి.

## జాతీయ సైన్స్ దినోత్సవం సంబరాలు

జైపూర్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :

జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా మంగళవారం భీమారం జిల్లాపరిషత్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సొంతంగా పలు రకాల



పరికరాలు తయారు చేసి ప్రదర్శించి అబ్బురపరిచారు. అదేవిధంగా విద్యార్థులు వివిధ రంగులతో కూడిన సైన్స్ ఆకృతులను ప్రదర్శించారు. వీటితో పాటు విద్యార్థుల మేధస్సుకు పధును పెట్టే విధంగా నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేవిధంగా వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.విక్రమ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రదర్శనలు నేటి ఆధునిక ప్రపంచంతో పోటీ పడే విధంగా అలవరుచుకోవాలన్నారు. కనుక నేటి సాంకేతికతను జీవితంలో భాగం చేసుకునేలా ప్రతిభను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా దారులపై కొరడా దులిపించిన ఆర్ ఐ మోహన్

### చిట్యాల తల్వేద వెంగ్వాపేట్ లో నుంచి చిట్యాల వాగులో పట్టుబడినట్టు నిరూపించిన. ఆర్ ఐ మోహన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

నిర్మల్ జిల్లా లోని చిట్యాల తల్వేద వెంగవాపేట్ లో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా మాఫియా లా పై కొరడా జులిపించిన ఆర్ ఐ





మోహన్‌వార్తల్లో ప్రచురితమైన మూడు గ్రామ పంచాయతీల వీడిసిల అధీనంలో ఉన్న వాగులపై జరుగుతున్న అక్రమార్కులపై పదుల సంఖ్యలో జరుగుతున్నట్టు ప్రచూరితమైనప్పటికీ వార్తను పక్కన నెట్టేసి ఒకరిద్దరిని పట్టుకొని చలాను రూపంలో రుసుములు వసూలు చేసి వస్తున్న అధికారులు కేసు నమోదు కాకుండా వదిలేయడం అనగా ఒక్క ట్రాక్టర్ కు బదులు 10 ట్రాక్టర్లు దంపింగ్ గాని వ్యాపారం గాని చేసుకొనే విధంగా ఉన్నట్టు అధికారుల తీరు అనిపిస్తుంది ఇప్పటివరకు ప్రచురితమైన వార్తలకు స్పందించి అధికారులు ఎంతమంది అక్రమ ఇసుక దారులపై కేసులు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేశారు వాటిపై వివరణ అధికారులు ఎందుకు ఇవ్వడం లేదు అని జనాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఒకే చెట్టుకు కాస్తున్న కాయలు రెవెన్యూ మైనింగ్ పోలీసు అధికారుల తీరు గాలికి వదిలేస్తున్న అధికారులు ప్రభుత్వపరంగా చట్టరీత్యా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మాఫియాలపై కేసులు చేసి ఎంతమంది ట్రాక్టర్లను సీజ్ చేశారో వీటి వివరణ తెలుపాలని ప్రజలు కోరుకుంటున్నారు ఒకవేళ ఇప్పటివరకు ఫీజ్ అయిన ట్రాక్టర్ల వివరణ ప్రజల ముందుకొస్తే ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న వీధుల్లో భాగంగా ప్రజాధనాన్ని కాపాడినందుకు అభినందించి అధికారులకు సన్మానం తో స్వాగతిస్తామని ప్రజల్లో నుంచి వినిపిస్తున్న భావజాలం.

## ఉపాధి హామీ నిధులతో డ్రైనేజీ పనులకు భూమి పూజ

లోకేశ్వరం ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి )

లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో బుధవారం రోజు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలోగ్రామ కమిటీ చైర్మన్ దడిగ ముత్యం, క్యాషియర్ కొట్టల రమణారెడ్డి, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ కట్ట నరేందర్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు దడిగ భోజన్న, గ్రామ కమిటీ సభ్యులు జడల భోజన్న, ఎస్ రాజు, గంటగారి రంగారెడ్డి, ఓమని జగ్గన్న, గొల్ల ఆనంద్ గ్రామ కమిటీ సభ్యులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ తిరుగువారం పండుగ

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:

రామకృష్ణాపూర్ ఆర్కే వన్ ఎ గని పాలవాగు ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర పూజారులు మొదటగా వచ్చే బుధవారం తిరుగు వారం పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి జనరల్ మేనేజర్ ఏ మనోహర్,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సైలెంద్ర సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 21 నుండి 24 వరకు సింగరేణి సౌజన్యంతో జాతరను విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందని, జాతరకు సహకరించిన అధికారులకు,సింగరేణి కార్మికులకు, ఇతర కార్మిక సంఘాలు, ఎస్ అండ్ పిసి, పోలీస్ సిబ్బంది, సివిల్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వారి సౌజన్యంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరను విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. తిరుగు వారం రోజున అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఆర్కే వన్ ఎ మేనేజర్ జయంత్ కుమార్, కేకే 5 వేల్పర్ ఆఫీసర్ కార్తీక్, మందమరి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ



ఆంజనేయులు, సుదర్శన్, లింగయ్య, గుర్తింపు సంఘం ఏఐటియుసి పేట్ కార్యదర్శులు, ఫిట్ సెక్రటరీ వినయ్ కుమార్, ఆర్కెపి సిహెచ్చి హరి రామకృష్ణ, సంపత్, సాయి, టీబీజీకేస్ నాయకుడు మేడిపల్లి సంపత్, మందమర్రి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

మందమర్రి , ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి) :

మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సూపర్వైజర్స్ క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 26 క్వార్టర్లకు దరఖాస్తులు కోరగా, 25 దరఖాస్తులు రాగా, 08-క్వార్టర్లు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రామదాస్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం మైత్రేయ బంధు, ఎస్ %౿% పిసి సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో యువరైతు మృతి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 28 :
దరూరు మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో యువరైతు లొడ్డ తిప్పన్న (అలియాస్ రాజేష్ ) (30) అనే వ్యక్తి తమ వ్యవసాయ పొలంలోని బోరు మోటర్ దగ్గర కేబుల్ వైరు అర్త్ కావడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం.



## ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేసిన ప్రజా జ్యోతి యాజమాన్యం

గద్వాల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28:
తెలంగాణ స్టేట్ మొత్తం ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ,ఈనెల 28 తేదీ నుండి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులందరూ కూడా ఒత్తిడి లేకుండా సమయపాలన పాటిస్తూ ఎగ్జామ్ సెంటర్లకు హాజరై పరీక్షలు బాగా రాయాలని,ఎవరు కూడా ఇబ్బందులు పడకుండా మంచిగా ఆలోచన చేసి, మంచి మార్కులు తెచ్చుకునే విధంగా రాయాలని ప్రతి విద్యార్థికి ఆల్ ద బెస్ట్ తెలియజేసిన ప్రజా జ్యోతి యజమాన్యం సీఈవో బిక్షపతి రెడ్డి,ఎండి శ్రీనివాసరెడ్డి, ఎడిటర్ శ్రీనివాస్,గద్వాల్ స్టాఫర్ భీమరాయుడు, గోపాల్,తదితరులు తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**-సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులను అభినందించిన ఎంఈఓ రాజు**

మానవపాడు, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28.
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల పరిధిలో.. బుధవారం జల్లాపురం హై స్కూల్లో విద్యార్థులు భౌ





తిక,రసాయన శాస్త్రము మరియు జీవ శాస్త్రానికి సంబంధించిన వివిధ ఎక్స్పిట్లను తయారు చేసి ప్రదర్శించారు. ఇట్టి ప్రదర్శనను స్థానిక పాఠశాల విద్యార్థులతో పాటు జల్లాపురం ప్రైమరీ స్కూల్, బోరవెల్లి యు.పి. యస్ మరియు ప్రవేట్ పాఠశాలవిద్యార్థులు, ఉపాధ్యాయులు తిలకించారు. ఇటిక్యాల మండల విద్యాధికారి రాజు సైన్స్ ప్రదర్శన ను చూసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సైన్సు క్విజ్ ను శ్రీలక్ష్మి, రాణి ,మురళి,వెంకటేశ్వర రెడ్డి నిర్వహించారు. విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ శాస్త్రవేత్తల గురించి ఆడుతూ,పాడుతూ చక్కగా ప్రసంగించారు.పాఠశాల ప్రాంగణమంతా సైన్స్ బొమ్మలతో రంగవల్లులు వేశారు.క్విజ్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

మానవపాడు, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28.
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని స్థానిక




జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. ఇందులో విజేతలకు బహుమతులు అందజేశారు. సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు వివిధ అభివృద్ధి రకమైన అంశాలు వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయునీయులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షకు ఆలస్యం

**అనుమతించని అధికారులు**
**-పరీక్ష కేంద్రం నుండి కన్నీరుతో వెనుతిరిగిన విద్యార్థులు**

మానవపాడు, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28.
ఉమ్మడి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి కాగా జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు ప్రభుత్వ గంగు వెంకట కృష్ణారెడ్డి జూనియర్ కళాశాలలో.. పరీక్ష కేంద్రానికి ముగ్గురు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు పరీక్ష రాసేందుకు వారిని అనుమతించలేదు.



దీంతో అధికారులను బతిమిలాడిన పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో ఆ విద్యార్థులు కన్నీరుతో వెనుతిరిగారు. ఇద్దరు బస్సు ఆలస్యంగా రావడంతో, ఆరోగ్యం బాగాలేక లేటుగా వచ్చినట్లు వారు తెలిపారు. స్థానికులు మాత్రం విద్యార్థులకు అవకాశం ఇచ్చుంటే బాగుండని అభిప్రాయ వ్యక్తం చేశారు. ఒక నిమిషం లేట్ కావడంతో విద్యార్థులను అనుమతించకపోవడం చాలా బాధాకరమని, వారు కష్టపడిన తీరు వృధా అవుతుందని అన్నారు. ఎస్సై చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు అన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ నందు సైన్స్ ఫెర్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్

గద్వాల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28:
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య స్కూల్ లో సైన్స్ ఫెర్ ఏర్పాటుచేసిన సందర్భంగా గద్వాల జిల్లా జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు సరిత ని స్కూల్




సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వాలన చేయించారు.చిన్నారుల ఏర్పాటు చేసిన కళాకండాలు, సైన్స్ ఆవిష్కరణలు, నాటికలు,సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.సరిత మాట్లాడుతూ,శ్రీ చైతన్య స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమాన్నికి ఆహ్వానించిన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములని చిన్నారులతో కలిసిపోవడం చాలా ఆనందంగా ఉంది. చిన్నారుల చేసినేది ప్రతిదీ చాలా చక్కగా ఉంది చిన్నారులు తమ ఆవిష్కరణల గురించి చక్కగా వివరించారని సరిత తెలిపారు.

ప్రతి విద్యార్థి తన అభిరుచులకు తగ్గట్టుగా వయసుకు మించిన ఆలోచన శక్తితో ఎంతో అద్భుతంగా కళాకృతులను,సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం భాగుంది.



సైన్స్ ఫెర్ లాంటి కార్యమాలు చిన్నారుల సృజన శక్తికి పదును పెడుతుందని ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులను భవిష్యత్తులో తమ లక్ష్యమును నిర్ధారించుకునేందుకు చాలా ఉపయోగ పడతాయని తెలిపారు.అంతేకాకుండా ప్రతి విద్యార్థి కూడా మీకున్న పరిజ్ఞానంతో చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలోకి మీరు ఎదగాలని మీ ఎదుగుదలను చూసి మీ యొక్క తల్లిదండ్రులకు మీ యొక్క స్కూల్ యజమాన్యంకు మంచి పేరు తెచ్చే విధంగా చదువుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాగ తులసి, స్కూల్ సిబ్బంది.కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఐదు కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు

## పరీక్షకు గైరాజరైన 45 మంది విద్యార్థులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):
బుధవారం రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. నారాయణపేటజిల్లా మఖ్తల్



నియోజకవర్గంలో 1340 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కొరకు ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మఖ్తల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,స్కాలర్ జూనియర్ కళాశాలలో, మైనార్టీ గురుకుల పాఠశాలలో మొత్తం మూడు సెంటర్లను ఏర్పాటు చేయగా మాగనూర్ ఉట్కూర్ మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష కావడంతో విద్యార్థులు ఉదయం 9 గంటల లోపే తమ తమ పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను కళాశాలల ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసి కేంద్రాలలోకి వదిలారు. సీఐ. చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా వైద్యాధికారులు అన్ని పరీక్ష

కేంద్రాల వద్ద వైద్య సిబ్బందినీ అందుబాటులో ఉంచారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా




ముగిసింది. మఖ్తల్ నియోజకవర్గంలో ఉన్న ఐదు ఇంటర్ పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉన్న 1,340 విద్యార్థులకు గాను1295 మంది విద్యార్థులు హాజరు కాగా 45 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మాగనూరు పరీక్షా కేంద్రంలో 171 మంది విద్యార్థులకు గాను 166 మంది, మఖ్తల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 322 మంది విద్యార్థులకు గాను 311 మంది,స్కాలర్ జూనియర్ కళాశాల 289 మంది విద్యార్థులకు గాను 274 మంది,మైనార్టీ గురుకుల 386 విద్యార్థులకు గాను 280 మంది విద్యార్థుల హాజరు కాగా మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలలో 45 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని అధికారులు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్లు, అదనపు చీఫ్ సూపర్డెంట్లు,అధికారులు పాల్గొన్నారు.

# సంగంబండలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):
బుధవారం సంగంబండ గ్రామంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నారాయణపేటజిల్లా మఖ్తల్ మండలం సంగంబండ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ తరగతులలో తమ తోటి విద్యార్థులకు చాలా చక్కగా తాము ఎంచుకున్న పాఠ్యాంశాలను బోధించడం జరిగింది. ముఖ్యంగా అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి అని అందుకే మేమందరం ఉపాధ్యాయులుగా నియామకమై విద్యార్థులకు చక్కటి పాఠాలు బోధించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఆనందాన్ని ఈరోజు మేమందరం అనుభూతి పొందాము అని తెలియజేశారు. స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ గా బి.అఖిల,జిల్లా విద్యాధికారిగా ఏ.మధుమిత,మండల విద్యాధికారినీగా అశ్విని,కాంప్లెక్స్ హెచ్ఎంగా అరవింద్ కుమార్, ప్రధానోపాధ్యా యులుగా మంజునాథ్ రెడ్డి,డిఆర్పిగా అతులితేజ్ లు ఎంచుకున్న వారి వారి పాత్రలను చాలా చక్కగా పోషించడం జరిగింది. కార్యక్రమం విజయవంతం



అవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలంపల్లి వెంకటేష్ ఉపాధ్యాయులు వెంకట రాములు, పరమేశ్వరి తదితరులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఊట్కూర్ లో బిఆర్ఎస్ కు భారీ షాక్ ఇచ్చిన మాజీ సర్పంచ్లు

**- సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు,పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

**–ఊట్కూర్ మండలాన్ని అభివృద్ధి చెందించి: చల్లా వంశీచంద్ రెడ్డి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న కొన్ని రోజుల్లోనే ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి దిశగా అడుగులు వేస్తుందని గుర్తించి ఈరోజు వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు,పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి,మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డితో పాటు పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ 10 మంది తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి,మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు,పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఊట్కూరు మండలంలో ఏ ఒక్క గ్రామాలలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ఏ గ్రామానికి వెళ్లాలన్న రోడ్లు డ్రైనేజీలు సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం తనకు తెలుసని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలు గుర్తుపెట్టుకొని వారి ఓటుని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి తమ అభిమాన నాయకుడు, ఆత్మీయ మిత్రుడైన వాకిటి శ్రీహరిని మఖ్తల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి గత పాలకులకు బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. అదే పట్టుదలతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేయాలని ఆయన కార్యకర్తకు పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మర్చిపోదని ఏదో ఒక రోజు తప్పకుండా వారిని



గుర్తిస్తుందని కావున ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధుడై కాంగ్రెస్ పార్టీ విజయ సాధన కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి నేడు పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరిని కూడా పార్టీ సముచిత స్థానం కల్పించి గౌరవించుకుంటామని ఎవరు కూడా అపోహకు గురి కావద్దని ఆయన భరోసానిచ్చారు. అలాగే తన గెలుపు గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధుడై ఏ విధంగా అయితే కృషి చేశారో అట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఊట్కూరు మండలాన్ని జిల్లాలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచుతానని ఊట్కూర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరు ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాలకృష్ణారెడ్డి,గవినోళ్ల గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి,కోళ్ళ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివస్వాముల శివ మహా పూజ

## శివనామ స్మరణతో మార్మోగిన సామాన్ పల్లి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):
శివ స్వాముల శివనామస్మరణతో మార్మోగిన సామాన్ పల్లి గ్రామం బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సామాన్ పల్లి గ్రామంలో శివస్వాముల, గురుస్వామి ప్రభు ఆధ్వర్యంలో శివ మహా పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. శివ మహా పూజ సందర్భంగా ఉదయం 7 గంటలకు గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం నుంచి శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వరకు శివమాల ధారణ చేసిన





స్వాముల భజన కీర్తనల మధ్య దప్పు చప్పుడాలతో పెద్ద ఎత్తున కలశ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శివయ్యకు మహా పడిపూజ,జ్యోతిర్లింగాల పూజ,కనకాభిషేకం, మెట్ల పూజ,మొదలగు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా శివయ్యకు చేసిన కనకాభిషేకం యొక్క డబ్బులను వేలం వెయ్యగా సామాన్ పల్లి గ్రామానికి చెందిన ఎర్రన్ తిప్పన్న రూ.50 వేలకు వేలంలో దక్కించుకున్నారు. మహా పడిపూజ సందర్భంగా ఆర్కెస్ట్రా కార్తీక్ చారి బృందం ఆలపించిన భక్తి సంకీర్తనలు విశేషంగా విచ్చేసిన భక్తులను ఆకట్టుకున్నాయి. ఇట్టి శివ మహా పూజ కార్యక్రమానికి విచ్చేసిన వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని అన్న తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన గురు స్వాములు,శివ భక్తులు,గ్రామ పెద్దలు యువకులు మహిళలు వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది శివ భక్తులు పాల్గొన్నారు.

## డీ.వి.యం.ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే,స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని స్థానిక స్థానిక దయానంద విద్యా మందిర్ ఉన్నత పాఠశాల ( ఇం.మీ)లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులు తయారు





చేసిన ప్రయోగాలు స్థానిక చూపరులను మరియు వివిధ పాఠశాలల విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులుగా చాలా చక్కగా వారి వారి పాత్రలు పోషించి తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ కర్ని లక్ష్మి మాట్లాడుతూ , విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యమాలు దోహద పడతాయని పేర్కొన్నారు.కలెక్టర్ గా భార్గవి , డి.ఈ.ఓ గా బి. లావణ్య , ఎం.ఈ.ఓ గా శైలజ , పాఠశాల ప్రిన్సిపాల్ గా నందిని , కరస్పాండెంట్ గా వంశీ తమ పాత్రలు పోషించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కర్ని లక్ష్మి , ఉపాధ్యాయులు శేష గిరి , కునాల్ , అంబ్రేష్ , భీమేష్ , చంద్రశేఖర్ , మహేష్ , శ్రీలత , శిల్ప , పాఠశాల కరస్పాండెంట్ కర్ని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భజన కార్యక్రమంలో డీకే అరుణ

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )



అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ అయ్యప్ప భజన కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అయ్యప్ప, గణపతి పూజలు చేశారు. అనంతరం భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలమూరు ప్రజలందరిపై అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు.

## పోచమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్ పోచమ్మ (శీతలాదేవి) ఉత్సవాల్లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతనమైన దేవాలయ అభివృద్ధి కోసం తన హయంలో రూ.15 లక్షలు ఇచ్చినట్టు చెప్పారు. ఆలయం లో మొదటిసారి సంప్రదాయ పూజలు చేయడం, పట్టువస్త్రాల సమర్పణ చేయడం మంచి విషయమని తెలిపారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం ఇస్తామని చెప్పారు. మాజీ మంత్రి వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్ వేదావత్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, సతీష్, నరేందర్, చారీ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులు కాంగ్రెస్ ఒకటే కుటుంబం

- హస్తం విజయంలో బంజారుల పాత్ర కీలకం
- సేవాలాల్ యుగపురుషుడు
- కాంగ్రెస్ తోనే బలహీన వర్గాలకు అభ్యున్నతి
- రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**మరిపెడ,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీకి బంజారులకు అవినాభావ సంబంధం ఉందని, కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ బంజారులను ఎస్టీలోకి చేర్చి వారి అభ్యున్నతికి మార్గం వేశారని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ 285వ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అత్యంత వైభవంగా జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో జరిగిన భోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత ఆయనకు అతిథి గృహం వద్ద ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకగా ర్యాలీగా కార్యక్రమ స్థలివద్దకు తరలి వచ్చారు. అనంతరం గిరిజన పుజారుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరంమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీని రాష్ట్ర సెలవుగా ప్రకటించుకున్నామని, ప్రజల దీవెనలతో ఎమ్మెల్యేగా రాంచంద్రునాయక్ గెలవటం జరిగిందన్నారు. సేవాలాల్ అనే వ్యక్తి మనుషుల్లో పుట్టిన యుగపురుషుడన్నారు. బంజారుల అభ్యున్నతి కోసం 200ఏళ్ల క్రితం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. బంజారులకు చైతన్యం కలిగించి, వారి సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గడచిన సార్వత్రికల్లో ప్రజలు విశ్వసించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు న్యాయం లభిస్తుందని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ కావాలని ప్రభుత్వాన్ని మార్చారన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో లంబాడీ సోదరులది కీలక పాత్ర ఉందని, 1976లో ఇందిరమ్మ హయాంలోనే గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించటం జరిగిందన్నారు. కాంగ్రెస్ కు లంబాడీ సామాజికవర్గం ఎల్లప్పుడు అండగా ఉందని, లంబాడీ సామాజికవర్గాన్ని ఎస్టీల్లో చేర్చటంతో కాంగ్రెస్ లో లంబాడీలు కుటుంబసభ్యులయ్యారన్నారు. ఆ సంభందం ఉంది కనుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించుకున్నారని, అదే విధంగా ఎంపీ ఎన్నికల్లో సైతం గెలిపించాలన్నారు. మూడు నెలల పాలనలోనే ఆరు గ్యారంటీల్లో నాలుగు ప్రజలకు అందించటం జరిగిందన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఫీ జర్ని కల్పించామని ఇప్పటి వరకు సుమారు 17కోట్ల మహిళలు ఫ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారన్నారు. అదే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు పెంచి ప్రజలకు మరింత మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామన్నారు. అదే విధంగా రెండు రోజుల క్రితం మరో రెండు హామీలు రూ.500లకు గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వ పేదింటి మహిళలకు అందిస్తోందన్నారు. అదే విధంగా బీపీఎల్ కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచేందుకు 200యూనిట్ల ఫ్రీకరెంటు అందిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో గిరిజనులకు సముచిత ప్రాధాన్యత లభిస్తుందన్నారు. అంతే కాకుండా గత ఎన్నికల్లో రాంచంద్రునాయక్ కు వెన్నంటే ఉన్న గిరిజనులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా అత్యధిక లంబాడీలు నివసిస్తున్న డోర్నకల్ ప్రాంతంలో సంత్ సేవాలాల్ గుడి నిర్మాణం ప్రభుత్వం ద్వారా నిర్మించేలా కృషి చేస్తానని, ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఆలయ నిర్మాణానికి నియోజకవర్గంలో అనువైన ప్రాంతాన్ని ఎంచుకుని నిర్మాణ ఏర్పాట్లు చూసుకోవాలని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, రాష్ట్ర ఆదివాసి నాయకుడు, బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ భూక్యా కృష్ణా నాయక్, తేజావత్ నెహ్రూ నాయక్, బానోత్ నరేష్, జరుపుల విజయ్ నాయక్, భూక్యా మంగిలాల్ నాయక్, బానోత్ మహేష్, బానోత్ పాపా లాల్ నాయక్, బానోత్ వీరన్న, బానొత్ శరత్, గుగులోతు రాజేష్, గుగులోతు శ్రీనివాస్, బానొత్ బోడియా, బానోత్ మల్సూర్, గూగులోతు శ్రీను, గన్ను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి కాంగ్రెస్ పథకమే

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



**మరిపెడ, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని, అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కాంగ్రెస్ పథకాలే అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరై 36మంది లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని, వారి దొపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిందన్నారు. త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం సైతం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నందకుమార్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు



**మరిపెడ.,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి )**మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాల లో సైన్స్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. భారతరత్న, నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, రామన్ ఎఫెక్ట్ ఫిబ్రవరి 28న కనుగొన్నారు. నోబెల్ బహుమతి సాధించిన సందర్భంగా భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ గౌరవార్థం జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం రామచంద్రు ఆధ్వర్యంలో సైన్స్ వేడుకలు గొప్పగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లైతే జీవితంలో విజయాలు సాధించి, అత్యున్నతమైన స్థానాలకు చేరుకోవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సునీల్ కుమార్, మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు, కేదారి, అనురాధ, షహీన్ సుల్తానా శిక్షణలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాలైన పోటీలు, వ్యాసరచన, ప్రసంగము, సైన్స్ పాటలు, సైన్స్ నృత్యం, క్విజ్, రంగోలి, భౌతిక రసాయన, జీవశాస్త్ర ప్రయోగాలు చేసి విద్యార్థులను అలరించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ శ్రీశైలం, సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం విజయలక్ష్మి, ఇందిరా, ప్రసాదరావు, శంకర్, ప్రేమ్ సాగర్, హరి, వెంకన్న, సురేష్, సఫియా బేగం, ఉమాదేవి, హరినాథ్ బాబు, భద్ర, వెన్నెల, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచు కోవాలి



**తొర్రూరు, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ):** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచు కోవాలని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం కె. సుధాకరా చారి అన్నారు. భారత శాస్త్రవేత్త సర్ వెంకట రామన్ ఆవిష్కరణ రోజును పురస్కరించుకొని బుధవారం మండలంలోని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం చేపట్టారు. దానిలో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్ చేపట్టగా విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు క్విజ్, రంగోళి పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు.సుధాకరాచారి మాట్లాడుతూచిన్ననాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలన్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించా లన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్‌తోనే సాధ్యమవుతుందన్నారు. విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని జ్ఞానం, నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్, కుమార్, సంపత్, రాజేశ్వర్, శంకర్, విజయలక్ష్మీ, మహేందర్, ఎన్. శ్రీనివాస్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు చిరస్మరణీయం



- ఐక్యమత్యమే మహాబలం
- ప్రతి పోరాటంలోనూ ముందువరుసలో గిరిజనులు
- సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- ఏకవాఖ్య తీర్మాణాలతో తండాల్లో పోటీకి చెక్
- గిరిజనులు స్థానికంగా బలపడాలి
- విద్యా, ఉపాధిలో లంబాడీలకు అన్యాయం
- కాంగ్రెస్ హయాంలో యువత భవితకు పెద్దపీట
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

**మరిపెడ, ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి):** గిరిజనులు అంతా కలిసి ఐక్యంగా ఉండాలని, ఐక్యంగా ఉండి అనుకున్నవి సాధించుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సూచించారు. సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి కుటుంబం భవిష్యత్ కాలంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి భోగ్ బండారో కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, రాష్ట్ర ఆదివాసి అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. తొలుత భోగ్ బండారోకు సంబంధించి పూజా క్రతువును బంజార పరంపరలో కొనసాగించారు. అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో తండాల్లోని లంబాడీ సోదరులు విడివిడిగా మిగిలిపోయారని, అంతా కలిసి ఏకతాటిపై ఉంటేనే సామాజికవర్గ పరంగా బలపడతామన్నారు. బంజారుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ సూచనలు ఆచరణీయమని, ఆయన పాటించిన జీవన నిబంధనలు తప్పక అన్ని బంజార కుటుంబాలు పాటించాలని కోరారు. ఆయన చూపిన మార్గంలో నడచిన ప్రతి ఒక్క లంబాడీ సోదరుడు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహి స్తాడన్నారు. తండాల్లో రానున్న ఎన్నికల్లో ఏకగ్రీవం చేసుకోవాలని అంతా కలిసి ఏకవాఖ్యంపై ఉండి బలమైన నాయకుడిని ఎన్నుకుని తండాను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. గత పాలకులు తండాలను జీపీలుగా చేసినప్పటికి పాలన సౌధాలు, రెవెన్యూ పరిధులు మార్చకుండా గిరిజనులకు అన్యాయం చేశారన్నారు. మోసపూరితమైన మాటలతో లంబాడీలకు రిజర్వేషన్లు అందించటంలో కూడా ఆలస్యం చేశారన్నారు. అదే విధంగా మండల స్థాయి విద్యను బలోపేతం చేయకపోవటంతో డోర్నకల్ నియోజవకర్గంల అత్యధికంగా ఉన్న లంబాడీలు ఉన్నత విద్యకు దూరమయ్యారన్నారు. తద్వార పిల్లల భవిష్యత్ ఓ తరం ఆగిపోయిందని, నేటి ప్రభుత్వం ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేస్తుందన్నారు. గిరిజనులు స్థానికంగా బలపడినపుడే పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. గత పదేళ్ల కాలంలో బంజార యువతకు ఉపాధి దొరకక కూలీ పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీ నాయకులు ఎందరున్నా గిరిజనుల బతుకుల్లో మార్పులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో 2లక్షల ఉద్యోగాలు తప్పకుండా అందిస్తామని, అందున బంజార యువతకు 20వేలకు పైన ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఈ ప్రాంతానికి ఎంతో పని చేశానని, గిరిజనుల అభ్యున్నతి కోసం గురుకులాలు ఏర్పాటు చేశానన్నారు. లంబాడీలు ఐక్యంగా పోరాడి చట్టసభల్లో సముచిత ప్రాధాన్యత పొందాలన్నారు. అదే విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలు రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బలపర్చాలన్నారు. అనంతరం బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ లంబాడీలు, గిరిజనుల, బంజారులుగా పిలువబడే తాము వాస్తవానిక గ్వార్ బాయ్ పిలువబడాలన్నారు. బంజారులుగా, లంబాడీలుగా తమకు సమాజం నామకరణం చేసిందని తమ అసలు జాతి గ్వార్ జాతి అన్నారు. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురైన బంజారులను ఇందిరమ్మ ఆదుకుని ఎస్టీ రిజర్వేషన్‌లో కలిపి సమాజంలో సముచిత స్థానం కల్పించిందన్నారు. అలాంటి ఇందిరమ్మ పాలనకు రానున్న ఎంపీ ఎన్నికల్లో పూర్తిగా డోర్నకల్ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో రేవతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మాజీ సర్పంచ్ భూక్య కృష్ణా, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ భూక్యా కృష్ణా నాయక్, తేజావత్ నెహ్రూ నాయక్, బానోత్ నరేష్, జరుపుల విజయ్ నాయక్, భూక్యా మంగిలాల్ నాయక్, బానోత్ మహేష్, బానోత్ పాపా లాల్ నాయక్, బానోత్ వీరన్న, బానొత్ శరత్, గుగులోతు రాజేష్, గుగులోతు శ్రీనివాస్, బానొత్ బోడియా, బానోత్ మల్సూర్, గూగులోతు శ్రీను, గన్ను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

జడ్పీ సీఈవో విజయ లక్ష్మీ

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 28:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జెడ్పీ సీఈవో విజయ లక్ష్మీ అన్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో విద్యార్థులను ఫారం 6 ద్వారా నూతన ఓటరుగా నమోదు చేయు ప్రక్రియపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పి సీఈవో విజయలక్ష్మి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో,ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కు ప్రాముఖ్యతను గ్రామీణ స్థాయిలో ప్రజలకు తెలియజేయుటలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.విద్యార్థి స్థాయి నుంచి ఓటు హక్కు నమోదు, వినియోగంపై అవగాహన పెంపొందించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 01,2024వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫారం 6 ద్వారా తమ ఓటు హక్కును నమోదుకు అవకాశం కల్పిచినట్లు చెప్పారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల ద్వారా గ్రామీణ స్థాయిలో వారి తల్లిదండ్రులకు వారి ఇరుగు పొరుగు వారికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడం కోసం తెలంగాణ ఓటరు సంకల్ప పత్రాన్ని ప్రతి పాటశాల విద్యార్థులకు అందజేసి వారి తల్లిదండ్రులతో ఆ పత్రాన్ని చదివించి వారికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.దేశ భవిష్యత్తుకు బలమైన ప్రజాస్వామ్యంకు ఓటు హక్కు ముడిపడి ఉందని కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియగానికి అర్హులైన యువతీ, యువకులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి అవినాష్, సెక్టోరల్ అధికారి కిషన్ రావు, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవునిగుట్ట క్వారీ పనులు తక్షణమే ఆపాలి

దుబ్బ రాజశేఖర్ గౌడ్
బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు

**దేవరుప్పుల, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):** మండలం కడవెండి గ్రామ శివారు పరిధిలోని దేవునిగుట్ట పై అక్రమ క్వారీ పనులను వెంటనే ఆపాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. రోహిత్ మినరల్ గ్రానైట్ కంపెనీకి చెందిన వారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో 25 ఏళ్ల పాటు పర్మిషన్ తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ఎర్రబెల్లి అతన్ని వెనక్కి పంపినప్పటికి మళ్ళీ ఇటీవల జెసిబి తీసుకొచ్చి పనులు నడిపించడానికి ప్రయత్నిస్తున్నాడు అని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ తీసుకొని శాశ్వతంగా క్వారీని ఆపాలని కోరారు. క్వారీ పనులు తక్షణమే అపకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దాని వల్ల పర్యావరణానికి, మూగ జీవులకు ఎంతో నష్టం కలుగుతుంది అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య, నియోజకవర్గ కో-కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వడపల్లి సోమన్న, గణేష్, అన్వేష్, రమేష్, కళ్యాణ్, బెల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# 0-5 సంవత్సరాల పిల్లకు పోలియో చుక్కలు వేయించాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 28:** మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో వైద్య, విద్యా, సంక్షేమశాఖలు, గ్రామీణాభివృద్ధి అనుబంధ శాఖల అధికారులతో జిల్లా వైద్యాధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిమాట్లాడుతూ జిల్లాలో 34,728 మంది 0-5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని చెప్పారు. మార్చి 3, 4, 5 తేదీలలో వీరందరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోను, అర్బన్, రూరల్ ప్రాంతాల్లో, ట్రైబల్ ప్రాంతాల్లో మొత్తం 321 పోలియో కేంద్రాలు,18 మొబైల్ పాయింట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు బస్‌స్టాండ్, జనసమూహాలతో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన చెప్పారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో ఏదేని కారణాలతో మిగిలి పోయిన చిన్నారులకు మరుసటి రోజు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలోసి.హెచ్.ఐ ప్రోగ్రాం అధికారి డా అన్వేషిని, పి ఓ ఏం సి హెచ్ డా శ్రీదేవి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి :** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మండలంలోని మొట్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు, ప్రధానోపాధ్యాయులు ఎల్. కుమారస్వామి ఆధ్వర్యంలో సైన్సు ఉపాధ్యాయులు ఏ .సంపత్ కుమార్ నిర్వహణలో ఘనంగా నిర్వహించారు.పాఠశాల మొత్తంగా బాల శాస్త్రవేత్తలు తయారు చేసిన కొత్త ప్రయోగశాలను తలపించింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తరగతుల వారీగా వారి వారి స్థాయికి మించిన సైన్స్ ప్రయోగాలు నిర్మించి అందరిని మంత్ర ముగ్ధుల్ని చేసేలా, ప్రయోగ ఉపకరణాలు తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మకుండా ప్రతిదీ పరిశీలించి అనుభవం ద్వారా నిజాలను తెలుసుకోవాలని, విద్యార్థిని ,విద్యార్థులు సృజనాత్మకత ,తార్కిక ఆలోచనలను కలిగి ఉండాలని సూచించారు. ఒకరోజు కాకుండా ప్రతిరోజు తరగతి గదిలో తప్పనిసరిగా ఈ ప్రయోగాలు అన్నింటిని ప్రయోగపూర్వకంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు వివిధ ప్రయోగాలతో పాటు సైన్సులో రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు .
మొట్లపెల్లి పాఠశాలలో నిర్వహించని కార్యక్రమం అంటూ ఏదీ లేదని వీటిని అన్నింటినీ విద్యార్థులు ఉపయోగించుకొని ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సూచనలు పాటించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సందర్శించిన గ్రామ పెద్దలు విద్యార్థులు తయారు చేసిన ఉపకరణాలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ఉ పాధ్యాయులు బి.సదానందం ,పాఠశాల ఉ పాధ్యాయులు , కే. సదానందం, బి. వీరయ్య , డి. ఉమారాణి, కే .రవీందర్, పి. గ్లోరీ రాణి , కె. శ్రీధర్ స్వామి , ఎం. మధుసూదన్, జి .రాజయ్య , కే. రవి ప్రసాద్ ,రవి కిరణ్, విద్యార్థిని ,విద్యార్థులు, గుండ్లకర్తి,మెట్టుపల్లి విద్యార్థులు పాల్గొన్నారు.

**మహాత్మా జ్యోతిబా గురుకులంలో......**

మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబా గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ అలుబోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సైన్స్ టీచర్ల నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్స్ చూపరులను అకోట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్స్ పాపారావు, శ్రావణి,మనోజ్ కుమార్, భానుప్రసాద్, దామోదర్, రాజేంద్రప్రసాద్, లావణ్య, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మంద పై కుక్కల దాడి, 100 జీవాలు మృతి...

తుంగతుర్తి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పుగూడెం వీధి కుక్కల దాడిలో 100 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. బాధిత రైతు రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఊరి శివారులోని తన వ్యవసాయ క్షేత్రం చుట్టూ రక్షణగా ఇనుప కంచె ఏర్పాటు చేసి అందులో రెండు వందలకు పైగా గొర్రెలను పెంచుతున్నాడు. అయితే, రాత్రి వేళల్లో ఇనుప కంచెలోకి వీధి



మంగళవారం రాత్రి కుక్కలు చొరబడి దాదాపు 100 గొర్రెలపై దాడికి పాల్పడగా మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో సుమారు. రూ.10 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు రవీందర్ రెడ్డి తెలిపారు. ఘటనా స్థలానికి వెటర్నరీ వైద్యులు చేరుకోని పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వ స్పందించి తనను ఆదుకోవాలని కోరారు. గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని వాటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## మోసపూరిత ఏజేన్సిలను నిరుద్యోగ యువత నమ్మి మోసపోవద్దు

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):

నిరుద్యోగ యువత మోసపూరితమైన మాటలను నమ్మి ఉద్యోగాల వేటలో యువత మోసపోవద్దు అని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో టోకరా అనే శీర్షికతో వివిధ తెలుగు దినపత్రికలో వచ్చిన వార్తలకు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ స్పందిస్తూ కలెక్టరేట్ లో శానిటేషన్ (స్యావెంజర్) నిమిత్తం




కమిటీ ద్వారా ముగ్గురు స్యావెంజర్లను టెండర్ నిర్వహించి మణికంఠ ఏజెన్సీ ద్వారా సెప్టెంబర్,2023 మాసంలో తీసుకోవడం జరిగిందన్నారు.ఉద్యోగాల పేరిట మణికంఠ ఏజెన్సీ ఇతరుల వద్ద నుండి వసూలు చేసిన డబ్బులకు కలెక్టరేట్ కు సంబంధం లేదని బద్నాం చేసే ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.సంబంధిత కమిటీ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్దతిపై నియమించిన వివరాలను జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే కి పంపించటం జరిగిందని,మోసపూరితంగా నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసిన మణికంఠ ఏజెన్సీ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి కి సూచించారు.యువత మోసపోకుండా సంబంధిత శాఖ ల అధికారులను,ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగ వివరాలు తెలుసుకోవాలని ఎక్కడ కూడా ఏజెన్సీ లకు డబ్బులు ఇచ్చి మోసపోకు డదని యువతకు సూచించారు.

## విశ్వకర్మ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించాలి

### దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):

విశ్వకర్మ పథకం నిరంతర ప్రక్రియ అని ఆ దిశగా గ్రామీణ,మున్సిపాల్టీ లలో ప్రజలను చేతన్యం పర్చి వారి ఆర్థిక బలోపేతనికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ పథకం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకాన్ని గ్రామీణ,మిన్సిపాలిటీలలో ఎక్కువగా తీసుకెళ్లాలని అన్నారు.ఈ పథకం ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన ఎక్కువ కల్పించాలని అన్నారు.జిల్లాలో గ్రామీణ,పట్టణాలలో కలిపి ఇప్పటివరకు 5190 దరఖాస్తు లు అందాయని, ముఖ్యంగా ఏ కులస్తులైన చేతి వృత్తి లపై జీవిస్తున్నవారు అర్హులని అన్నారు.గ్రామ, మున్సిపాల్టీ స్టేజి 1 లో 1451 దరఖాస్తులు పరిశీలన చేయటం జరిగిందని అట్టి దరఖాస్తులు జిల్లా స్టాయి సెకండ్ స్టేజికి పంపించటం జరిగిందని తదుపరి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి స్టేజి 3 కి 936 దరఖాస్తులు పంపించటం జరిగిందని రాష్ట్ర స్టాయి లో 737 దరఖాస్తు లు ఆమోదం పొందాయని అన్నారు.జిల్లాలో గ్రామీణ,మున్సిపాల్టీ లో మిగిలిన దరఖాస్తులు త్వరగా పరిశీలన చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేచించారు.ఈ సమావేశం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి సీతారాం,ఎం ఎస్ ఎం ఈ శాఖ సహాయ సంచాలకులు (హైదరాబాద్ ) శ్రీనివాసరావు,డిపిఓ సురేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధనను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు సంవత్సరం పాటు ఎంతో కష్టపడి చదివి చివరి క్షణంలో నిమిషం నిబంధన వల్ల నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ, దేవరకొండ కోన్ని ప్రాంతాలలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యారు. ఉచిత బస్సు సౌకర్యం తో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సులు రాక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడి పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థుల జీవితంలో నీళ్ళు పోయడం చాలా దారుణమైన విషయం ఇట్టి విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే ఇంటర్ బోర్డు ఉన్నతాధికారుల లతో మాట్లాడి నిమిషం నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.లక్షల రూపాయాలలో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉన్నత ఉద్యోగస్తులే సమయ పాలన పాటించడం లేదు.గ్రామిణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు 5 నుంచి 10నిమిషాలు లేటు కావడం తో సంవత్సరం చదివిన చదువు బుడిద లో పోసిన పన్నీరు గా మారుతుందని అన్నారు తక్షణమే నిమిషం నిబంధనను ఎత్తివేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు




పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు పద్మావతి, బేబీ, అనూష, రోజా అభిరామ్, ఆంజనేయులు గణేషు,రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల ప్రత్యేక అభిరుచి పెంపొందించుకున్నట్లయితే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్



మీడియం ప్రిన్సిపాల్ మల్లయ్య, పాఠశాల డైరెక్టర్ ఎండి నజీర్ లు అన్నారు .

బుధవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ మరియు ఆవిష్కరణల స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబిస్తూ శాస్త్రీయ సాధనాలపై ప్రత్యేకంగా దృష్టి సాధించాలన్నారు. సైన్స్ అభివృద్ధి చెందడం వల్ల మానవ జీవితంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. భారతదేశానికి చెందిన చంద్రశేఖర వెంకట్రామన్ 1928 సంవత్సరంలో ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొనడం తో పాటు భౌతిక శాస్త్రంలో చేసిన కృషికి గుర్తుగా నోబెల్ బహుమతి వచ్చిందని అన్నారు. దీంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ డే జరుపుకుంటున్నామని అన్నారు. సైన్స్ అనేది మన జీవితాన్ని ఎంతో ప్రభావితం చూపుతుందన్నారు. నేడు మానవుడు గ్రహాలపైనే గాక చంద్రమండలం పైకి కూడా వెళ్లగలుగుతున్నాడని దీని అంతటికి సైన్సే కారణమన్నారు. మన విశ్వం. సౌర వ్యవస్థ గురించి సైన్సు తెలుపుతుందన్నారు. ప్రతిరోజు కొత్త కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయని వీటన్నింటికీ సైన్స్ ప్రధాన కారణం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సోలార్ వ్యవస్థ పనిచేసే విధానం. రాకెట్ వ్యవస్థ. చంద్రయాన్. ఫ్రిడ్జ్. కూలర్ తో పాటు పలు ప్రయోగాలను చేసి వాటి గురించి వివరించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు ఈరోజి. సంధ్య పాఠశాల ఉపాధ్యాయులు కోట వెంకట గోపాల్, సురేష్,సరిత,అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పెట్టిన ప్రతి స్కీము స్కామే...

### కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకు తిన్నది.
### వేల ఎకరాల ప్రభుత్వ భూములు కొల్లగొట్టారు..
### వందల ఎకరాల్లో కెసిఆర్, జగదీశ్ రెడ్డిలు ఫామ్ హౌస్ లు కట్టుకున్నారు..
### తమ ఫామ్ హౌస్ చుట్టూ రోడ్లు, ప్రాజెక్టులు నిర్మించుకున్నారు...
### తండాలను పంచాయతీలుగా చేశారు... నిధులు ఇవ్వలేదు
### కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన తండాలను అభివృద్ధి చేస్తాం
### సంతు సేవాలాల్ జయంతి సభలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి) :

గత కెసిఆర్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రవేశపెట్టిన ప్రతి స్కీములోనూ స్కాములే ఉన్నాయని మునుగోడు ఎమ్మెల్యే





కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని సంపదనంతా కెసిఆర్ ప్రభుత్వం దోచుకుతిన్నదని ధ్వజమెత్తారు. వేల ఎకరాల ప్రభుత్వ భూములను కాజేశారని, వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ లు కట్టుకున్నారని ఆరోపించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బుధవారం సంతు సేవాలాల్ 285 వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి సంతు సేవాలాల్ కు రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని ఆరోపించారు. కెసిఆర్, జగదీశ్ రెడ్డిలు మాత్రం వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ లు నిర్మాణం చేసుకొని వాటికోసం రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులను తెచ్చుకున్నారని ఆరోపించారు. ప్రతి కుల సంఘం ప్రజలను కేసీఆర్ మోసం చేశాడన్నారు. బంజారా సేవాలాల్ సంగాన్ని నిర్మిస్తామని గిరిజనులను మోసం చేశాడని ధ్వజమెత్తారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించినా వాటికి సొంత భవనాలు నిర్మించలేదని, నిధులు మంజూరు చేయలేదన్నారు. దీనితో తండాలన్నీ అభివృద్ధిలో వెనకబడిపోయినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. సంతు సేవాలాల్ ఆశయం స్ఫూర్తిగా తీసుకొని మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను మూసి వేయించినట్లు తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి గిరిజనులంతా మత్తుకు, మధ్యానికి దూరంగా ఉండాలని సూచించారు. తెల్ల బట్టలు వేసుకుని నా చుట్టూ తిరిగినంత మాత్రాన అభివృద్ధి జరగదని ప్రతి ఒక్కరు కష్టపడాలని, గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేసి కేవలం 200 మందిని మాత్రమే సమావేశానికి తీసుకురావడం పట్ల నిర్వాహకులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాలకు రమ్మంటే గిరిజనులు డబ్బులు అడుగుతున్నారు సార్ అని ఒక అధికారి నాకు ఫోన్లో చెప్పారని, స్టేజిపై ఉన్న ఆ అధికారికి చురకలు వేశారు. వచ్చే సంవత్సరం 2000 మంది గిరిజనులతో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఏర్పాటు చేసుకుందామని వివరించారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరెంటోతు బిక్షపతి నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, తాడూరి వెంకట్ రెడ్డి, నాంపల్లి మండల జెడ్పిటిసి ఏ వెంకటేశ్వర రెడ్డి, తహసిల్దార్ ఎం కృష్ణ, ఎస్సై జగన్, ఎంపీడీవో అన్ని శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్ , మార్కెట్ డైరెక్టర్ బాలు నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, అంతటి ధనుంజయ గౌడ్, సాగర్ నాయక్, రవీందర్ నాయక్, పర్సనబోయిన నరసింహ, మెరుగు జంగయ్య, దేవా నాయక్, రాజు నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో యూనివర్సిటీ మొదటి ర్యాంక్ సాధించిన జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులు

### అభినందించిన చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)

విద్యార్థులు నిరంతర కృషి మరియు దృఢ సంకల్పంతో అద్భుత ఫలితాలు సాధించవచ్చు.అని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల



విద్యార్థులు మరో సారి రుజువు చేశారని జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన మొదటి,మూడవ మరియు 5వ సెమిస్టర్ ఫలితాలలో జాగృతి కళాశాల విద్యార్థులు అత్యధికంగా 6గురు,10/10 గ్రేడ్ పాయింట్లు పొంది యూనివర్సిటీ మొదటి ర్యాంక్ ను సాధించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా బీకామ్ మొదటి సెమిస్టరు చదువుతున్న పాదరాజు యామిని మొదటి సెమిస్టర్ నుండి 5వ సెమిస్టర్ వరకు 10/10,జి పి ఏ గ్రేడ్ పాయింట్లు సాధించి యూనివర్సిటీ చరిత్ర లోనే ఒక ట్రెండ్ ను సెట్ చేసి టాపర్ గా నిలవడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు.ప్రతి విద్యార్థి ఇలాగే చదవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా 10/10గ్రేడ్ సాధించిన వారు శ్రావణి డేటా సైన్స్ 5వ సెమిస్టర్ 10/10పాయింట్లు, సాధించింది స్వాతి డేటా సైన్స్ 3వ సెమిస్టర్ 10/10,ప్రీతి డేటా సైన్స్ 10/10 లక్ష్మి ప్రసన్న బి జెడ్ సి ఎస్ మొదటి సెమిస్టర్ 10/10గ్రేడ్లు సాధించారు. అంతే కాకుండ 176విద్యార్థులు 9గ్రేడ్ పాయింట్స్ సాధించారని తెలిపారు.ఈసందర్భంగా వారికి గోల్డ్ మెడల్స్ మరియు సిల్వర్ మెడల్స్ తో అభినందించారు.ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ మల్లేశం,గింజల రమణ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి అకాడమీక్ కో ఆర్డినేటర్ సీహెచ్ నవీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ట్రైని ఐ పి ఎస్ రాజేష్ మినా

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాకు ప్రభుత్వం నియమించిన ట్రైని ఐ పి ఎస్ రాజేష్ మినా కు కలెక్టరేట్ లో ఛాంబర్ కల్పించి శాఖ లపై వివిధ విభాగలకు సంబందించిన కార్యక్రమ వివరాలను వివరించాలని ఆయా రెవెన్యూ విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేచించారు. ముఖ్యంగా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం,మున్సిపల్



విభాగం,ల్యాండ్స్ విభాగం,ఆయుదాల లైసెన్స్ ల జారీ అలాగే ఎన్నికల విభాగాలను వివరించాలని సూచించారు.తిరుమలగిరి తహసిల్దార్ కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణ అందించాలని అలాగే కలెక్టరేట్ లో వారం రోజులు శిక్షణ నిమిత్తం ఐ పి ఎస్ రాజేష్ మీనా కు ఛాంబర్ కేటాయించడం జరిగినందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా ట్రైనీ ఐ పి ఎస్ రాజేష్ మీనా కలిశారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్సై రాంమూర్తి

కొండ మల్లేపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని క్రాంతి జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని బుధవారం ఎస్సై రాంమూర్తి




పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కళాశాల యాజమాన్యానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో రాజు, సిట్టింగ్ స్క్వాడ్ శంకర్, పిసి వాసు రామ్ ,గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సిద్దార్థ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):

మంగళవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ మొదటి,మూడవ,ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాలకు



చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని సిద్దార్థ డిగ్రీ కాలేజ్ ఛైర్మన్ మైలారిశెట్టి సైదారావు అన్నారు.బుధవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీకాం(సీఏ) స్టూడెంట్ ఎస్ కె.సన 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు తెలిపారు.డిగ్రీ 3వ సెమిస్టర్ బీకాం (సీఏ) స్టూడెంట్స్ టీ.త్రివేణి 9.88 జీపీఏ,ఎస్ కె.కౌసర్ 9.80 జీపీఏ సాధించారని అన్నారు.డిగ్రీ 5వ సెమిస్టర్ లో బీఎస్సీ(బిజడ్ సీ) గ్రూప్ స్టూడెంట్ ఎం.శృతి 9.64 జీపీఏ సాధించినట్లు తెలిపారు.వీరితోపాటు మరో 20 మంది విద్యార్థులు 9 కి పైగా జిపిఏను సాధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాణి, అధ్యాపకులు సతీష్, రమేష్, విజయ్ కుమార్, సతీష్,అఖిల్, మధు, నాగిని, జానయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఆకట్టుకున్న సైన్స్ డే వేడుకలు

నడిగూడెం, ఫిబ్రవరి 28 ,ప్రజా జ్యోతి:

అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు 60



విభాగాలకు సంబంధించిన ప్రయోగాలను ఏర్పాటు చేశారు. వీటిలో వాటర్ సైకిల్ సిస్టం , మానవ శరీరంలో ముఖ్యమైన అవయాల పనితీరుపై ఏర్పాటు చేసిన లైఫ్ సైకిల్ ప్రదర్శన ఆకట్టుకుంది. వీటితోపాటు 3 డి హాలో గ్రామ్, రోబో ,రాకెట్ ,ఏటీఎం ,లిఫ్ట్ ,లైట్ హౌస్ తృణధాన్యాలతో ఏర్పాటు చేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్య, సైదులు, హర్ష, వీరయ్య ,రజియా ,హనీఫా ,భాగ్యలక్ష్మి, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి



**రుద్రూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసిన వారిపై వెంటనే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్బర్ నగర్ గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసి, పార్టీ జెండాను కొద్ది దూరంలో రోడ్డు పక్కన పారవేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా అక్కడ ఏర్పాటు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు సైతం చించి వేశారన్నారు. మొన్న కోటగిరిలో ఎన్టిఆర్ విగ్రహం ఆవిష్కరణలో భాగంగా అక్బర్ నగర్ గ్రామంలో తుమ్మల నాగేశ్వర్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఇది చూసి ఓర్వలేక కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసిన వ్యక్తుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, పార్వతి ప్రవీణ్, రవి, కర్క అశోక్, నిస్సార్, సురేష్ బాబు, లాల్ మొహమ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**రుద్రూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ ను ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, ఓబిసి జిల్లా కార్యదర్శి పట్ల సురేష్, ఎంపిటిసి అనిల్ పటేల్, ఎస్. కే. గౌస్, కిసాన్ మోర్చ అధ్యక్షులు అడప సాయిలు, ఓబిసి అధ్యక్షులు కర్క అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ కార్తిక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి వ్యాసరచన పోటిల్లో

## కృష్ణవేణి విద్యార్థినికి ద్వితీయ బహుమతి




**బాల్కొండ,ప్రజా జ్యోతి** బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని %ఎ%.రిషిత(10 వ తరగతి) జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటిల్లో మంచి ప్రతిభ సాధిస్తూ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ తెలిపారు."జంతు సంరక్షణ వాటి పరిరక్షణ" అనే అంశం పై జిల్లా పశు వైద్య మరియు పశువు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని సమావేశపు హాల్ లో జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశువు సంరక్షణ శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్నాథ చారి, అసిస్టెంట్ డైరెక్టర్లు బస్వారెడ్డి, బానిక్ అహ్మద్ పాల్గొన్నారు.

## క్రమ శిక్షణతోనే విద్య: ప్రథమ అధికారి






**బాల్కొండ, ప్రజా జ్యోతి** బాల్కొండ విద్యార్థి దశలోనే క్రమ శిక్షణ తోనే విద్య అవలంబిస్తుందని యన్.సి.సి (ఆర్మీ) ప్రథమ అధికారి నర్సింగ్ రావు అన్నారు.నిజమాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గ కేంద్రంలో బుదవారం రోజు మదర్ థెరిస్సా ఉన్నత పాటశాల లో విద్యార్థుల వార్షిక ఉత్సవాల తో పాటు 10 వ తరగతి విద్యార్థుల వీడుకోలు ఉత్సవాల ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింగ్ రావు విద్యార్థులను ఉద్దేశిస్తూ జీవితంలో ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం అంటూ ఉండాలని,ఒక లక్ష్యం తో విద్యార్థి ఉన్నపుడే జీవితంలో అనుకున్న లక్ష్యంన్ని చేరుకునేందుకు అవకాశం ఉంటుందని,లక్ష్యం లేకుంటే ఆ విద్యార్థి జీవితాన్నే చేతులారా నాశనం చేసుకుంటారని వారి జీవితంలో జీవితాంతం బాధ పడుతూ ఉంటారని ఆయన విద్యార్థులను ఉద్దేశిస్తూ అన్నారు.విద్యార్థుల తల్లి దండ్రులు పిల్లలు పాఠశాలలో ఏ విధంగా చదువుతున్నారో చూసుకొనే బాధ్యత ప్రతి పిల్లల తల్లిదండ్రుల దేననిఅలాగే ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లలను మొబైల్ ఫోన్ కి దూరంగా ఉంచాలని అలాగే ఒక విద్యా సంస్థని నడపాలంటే ఎంత కష్టమో ఒక్కసారి ఆలోచన చెస్తూ పాటశాల యాజమాన్యానికి సహకరించాలని నర్సింగ్ రావు విద్యార్థుల తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ ఉత్సవాల సందర్భంగా పదవతరగతి విద్యార్థిని విద్యార్థులు జీవితంలో డాక్టర్,ఇంజనీర్, టీచర్ లుగా పోలీస్ అధికారుల అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధాన ఉపాధ్యాయులు జి.నర్సింహ రెడ్డి,మాట్లాడుతూ బాల్కొండ లో జూన్ 10.1991 లో కేవలం 02 విద్యార్థులతో ప్రారంభమైన పాటశాల 10 జున్ 2003 లో 30 మందితో మొదలుకొని నేడు 500 మందితో పురోగమనంలో ఉందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర పాటశాల కరెస్పొండేంట్ రామలక్ష్మి, ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, శ్రీ వేంకటేశ్వర,మదర్ థెరీసా ఉపాధ్యాయులు హాజరైనారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆంధ్రనగర్ ముస్లీం కమిటీ నాయకులు



**(నందిపేట్, ప్రజాజ్యోతి)** ఆర్మూర్ నియోజకవర్గ ఎం ఎల్ ఏ పైడి రాకేష్ రెడ్డిని బుధవారం నందిపేట్ మండలము లోని ఆంధ్రనగర్ ముస్లిం కమిటీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో అంకాపూర్ వెళ్లి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆంధ్ర నగర్ ఖబ్రస్తాన్ కు వెళ్లే రోడ్డు నిర్మాణం కొరకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చారు. కుల మతా, పార్టీ జెండాలకు అతీతంగా అందరి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఖజ, ఖాలిల్, బుజ్జ, అల్లాహబక్ష, మౌలాలి తదితరులు వెళ్లారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**బాల్కొండ, ప్రజా జ్యోతి** బాల్కొండ గ్రామానికి చెందిన ధర్మాయి లావణ్య భర్త పేరు రాజేందర్ వయస్సు 32 సంవత్సరాలు కులం మున్నూరు కాపు వృత్తి వ్యవసాయం,లావణ్య అను మహిళా ఈరోజు ఉదయం నాలుగున్నర గంటల ప్రాంతంలో చీర సహాయంతో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయినది.ఈమె తన భర్త ,అత్తా మామ, ఆడపడుచుల వేధింపులు తాళలేక ఉరివేసుకుని చనిపోయినది అని మృతురాలి తండ్రి అంబటి సాయన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్ఐ కె.గోపి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్



**బాల్కొండ, ప్రజా జ్యోతి** మెండోర మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ ముత్యాల సునీల్ కుమార్ కోడిచర్ల గ్రామానికి చెందిన ఓదెల గంగయ్య ఇటివల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పేద కుటుంబం కావడంతో వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు.అలాగే మెండోర మండల కేంద్రానికి చెందిన తాకల సాయన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలొ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్టులతోనే విద్యార్థులకు జ్ఞాన సంపద





**బిచ్కుంద ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోజాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్లో సైన్స్ టాలెంట్ టెస్ట్ బుధవారం నిర్వహించారు. సైన్స్ టాలెంట్ టెస్టులలో 7వ, 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ మాట్లాడుతూ%%ా%. సైన్స్ టాలెంట్ టెస్టులతో విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని అవగాహన పెంచడానికి ఎంతో ఉపయోగపడతాయని, సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. దేశానికి భవిష్యత్తులో సైంటిస్టులు అత్యవసరమని తెలిపారు. భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే సైంటిస్టులుగా మారాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం టెస్టుల్లో పాల్గొని గెలుపొందిన శ్రీశాంత్ సెవెంత్ క్లాస్ (ఫస్ట్ ప్రైస్).ఎస్.కె ఇమ్రాన్ సెవెంత్ క్లాస్ (సెకండ్ ప్రైస్). సాయి కృష్ణ ఎయిత్ క్లాస్(థర్డ్ ప్రైజ్). విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారదా మేడం ను మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హై స్కూల్ పాఠశాలల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**రుద్రూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** ఎలాంటి అనుమతులు లేకుండా సుంకిని క్వారీ నుండి అక్రమంగా ట్రాక్టర్ లలో ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం సమయంలో కూడా ట్రాక్టర్ లలో ఇసుక తరలిస్తుండగా రుద్రూర్ ఎస్సై మహేందర్ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మొరం, ఇసుక తరలించినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్సై మహేందర్ తెలిపారు.

## సీసీరోడ్డు పనులు ప్రారంభం



**బాల్కొండ, ప్రజా జ్యోతి** మోర్తాడ్ మండలం దొన్పాల్ గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభమయ్యాయి. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారి కృషి వల్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం%చీ=జు+ూ% నుండి ధోన్పాల్ గ్రామానికి 10 లక్షల సిసి రోడ్లు మంజూరయ్యాయి. పనులను అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఏఈ, సెక్రటరీ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, వై శ్రీ, తీగల సంతోష్ గంగా నర్సయ్య, అశోక్ మహిపాల్, ఆనంద్, సాయి రెడ్డి, రవినారాయణ,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 28** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుండి 12 గంటల వరకు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 140 మంది విద్యార్థులకు గాను 132 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 8 మంది విద్యార్థులు వివిధ కారణాలతో హాజరు కాలేకపోయారని ప్రిన్సిపాల్ గంగారం తెలిపారు. ప్రతిరోజు జరిగే పరీక్షలకు విద్యార్థులు సమయపాలన పాటించాలని ఎలాంటి కాపీఇంకి తావు లేదని వారు తెలిపారు.

### ఇంటర్ మొదటి సంవత్సరం

## పరీక్షకు 20 మంది విద్యార్థులు గైర్హాజరు

**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో బుధవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ మోడల్ పాఠశాలలో నిర్వహించిన మొదటి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ ,ఉర్దూ పరీక్షలలో 20 మంది గైర్హాజరు అయినట్లు ఆయా పరీక్ష కేంద్రాల డివోలు పద్మ, సప్న తెలిపారు. మొదటి పరీక్ష కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 259 మంది విద్యార్థులకు గాను 279 మంది విద్యార్థులు హాజరుకాగా పదిమంది విద్యార్థులు గైరాజరయ్యారు. రెండవ పరీక్ష కేంద్రం ఆదర్శ మోడల్ పాఠశాలలో మొత్తం 255 మంది విద్యార్థులకు గాను 250 మంది విద్యార్థులు హాజరుకాగా పదిమంది విద్యార్థులు గైర్హాజన్ అయినట్లు డీఓలు, సి ఎస్ లు హేమచంద్ర, సాయిబాబాలు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది వారు పేర్కొన్నారు. నేడు ద్వితీయ సంవత్సరం తెలుగు ,హిందీ ,ఉర్దూ పరీక్షకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 237 మంది విద్యార్థులు, ఒకేషనల్ లలో 31 మంది విద్యార్థులు,ఆదర్శ మోడల్ పాఠశాలలో మొత్తం 238 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు డిఓలు, సి ఎస్ లు తెలిపారు.

## ఫిజియోథెరపీ పరీక్షలను వినియోగించుకోవాలి

రిసోర్స్ టీచర్లు పెంటయ్య, సాయన్న



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 28** మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పాఠశాలలో నరాల బలహీనతతో బాధపడే విద్యార్థిని, విద్యార్థులు ప్రతి వారము నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపును వినియోగించుకోవాలని టీచర్లు పెంటయ్య, సాయన్నలు తెలిపారు. ఈ వ్యాయామం వల్ల నరాల బలహీనతతో బాధపడే పిల్లలకు ఈ పరీక్షలు చాలా మేలు చేస్తాయని డా. సారిక తెలిపారు. ఈ పరీక్షలో మొత్తం 8 మంది పిల్లలు పాల్గొన్నారని వారిని ప్రతిరోజు తల్లిదండ్రులు సహాయపడాలని తెలిపారు.

# గవర్నర్‌ను కలిసిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్

* డాక్టరేట్ పట్టాను పొంది రాజకీయాల్లోకి రావడం సంతోషం
* ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా విస్తృతంగా సేవలందించాలి
* తెలంగాణ రాష్ట్రగవర్నర్ తమిళిసై సుందరరాజన్



ప్రజాజ్యోతి మెదక్ ప్రతినిధి : నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యేగా జవాబుదారీ గా పనిచేయాలని... రాజకీయ భవిష్యత్ ఉజ్వలమైన భవిష్యత్ గా ఎదగడమే కాకుండా సమాజంలో ఉన్నతమైన స్థానంతో పాటు మంచి పేరు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్ అన్నారు. బుధవారం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను రాజ్ భవన్ కు వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందర రాజన్ మాట్లాడుతూ డాక్టరేట్ పట్టాను పొందడమే కాకుండా డాక్టరేట్ వృత్తిని వదిలేసి ప్రజలకు సేవలందించేందుకు తీసుకున్న రాజకీయ నిర్ణయం శుభసూచకం అని అన్నారు. అంతే కాకుండా తక్కువ సమయంలోనే ప్రజల్లోకి ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు చేసిన కృషి అంతా ఇంతా కాదని అన్నారు. మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలే మీ నియోజక వర్గ ప్రజల మనసులను దోచుకుందని అన్నారు. యువ ఎమ్మెల్యేగా నీవు గెలుపొందడం చాలా సంతోషకరంగా ఉందని, మీ ఉజ్వలమైన భవిష్యత్ కు నావంతు సహాయసాకారాలు అందిస్తానని గవర్నర్ తెలిపారు. రాజకీయ భవిష్యత్ కల్గిన నీకు... ప్రజల అభిమానంతో నిండునూరేళ్ళు ఆరోగ్యంగా ఉండేందుకు ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని అన్నారు. అంతే కాకుండా ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా మరింతగా సేవలందించాలని ఆమె కోరారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొడ్మట్ పల్లి లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. సివి రామన్ తన శాస్త్రపరిశోధన అయిన రామన్ ఫలితాన్ని ప్రపంచానికి నిరూపితం చేసిన ఫిబ్రవరి 28 న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది.పాఠశాలలోని విద్యార్థులు ఆయా తరగతులలోని సైన్స్ డయాగ్రామ్స్ ను వివిధ రంగులతో చక్కగా వేశారు.అలాగే వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్స్ ను విద్యార్థులు స్వంతంగా రూపొందించి,ప్రదర్శించారు.జాతీయ సైంటిస్టుల మరియు వారి పరిశోధనలను గురించి విద్యార్థులు చక్కగా ఉపాన్యాసించారు.సైన్స్ స్కిట్స్ రూపొందించడం జరిగింది. ఆనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు శివ శంకర్, ఇందిర బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రాజేశ్వరరావు,అర్చన,రాణి,రాధిక పాల్గొన్నారు.

## విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయండి



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; నారాయణఖేడ్లో నేడు నిర్వహించనున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని పెద్దశంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు సాధించడమే ధ్యేయంగా చేపట్టిన విజయసంకల్పయాత్ర ఈనెల 29న నారాయణఖేడ్ కు చేరుకుంటుంది అని రాజీవ్ చౌరస్తా వద్ద నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రివర్యులు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి.. సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి.. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. విజయ్ కుమార్ అంజయ్య . బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాణిక్ ప్రభు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ ) స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై వారి బాధ్యతలను నిర్వర్తిస్తూ విద్యార్థులకు ఎంతో చక్కగా పాఠాలు బోధించారు డి ఇ ఓ గా గాయత్రి యం ఇ ఓ గా ఐశ్వర్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా గౌతమ్ ఎంతో చక్కగా విధులు నిర్వహించారు. మిగతా విద్యార్థులు అఖిల మేఘన ప్రత్యూష నందీశ్వర్ రెడ్డి విశాల్ అక్షయ్ వర్ధన్ విశాల్ సుమిత్ రామ్ రాథోడ్ ఉపాధ్యా యులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల తరపున బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య ఉపాధ్యాయ బృందం అరుణ స్వరూప నాగలక్ష్మి కల్పన అనిత సునీత సువర్ణ సోని రాజేశ్వరి శివశంకర్ పాల్గొన్నారు.

## అభివృద్ధితో జహీరాబాద్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

*ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ ) బుధవారం జహీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, ప్రజలు ఎమ్మెల్యే మాణిక్ రావు ని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేయగా పలువురు సంక్షేమ సంఘం నాయకులు కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,& రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు మాట్లాడుతూ గతంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా మన్నారు.

## మెదక్ జిల్లాకు కొత్త కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్

ప్రజాజ్యోతి మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా కలెక్టర్ గా రాహుల్ రాజ్ పీఎస్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులను వెలువరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న రాజర్షి షాను అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు. అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న రాహుల్ రాజ్ పీఎస్ మెదక్ జిల్లా కలెక్టర్‌గా నియమించారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆమె వెల్లడించారు.

## కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమ



* పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పి సి బి అధికారులు

మనోహరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) మండలంలోని కళ్ళకల్ పరిశ్రమల నుంచి కాలుష్యం వెదజల్లుతుంటే పిసిబి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. జాతీయ రహదారికి కూతవేటు దూరములో ఉన్న మహాలక్ష్మి వ్యాలీమార్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వాయు కాలుష్యం పొగ రూపంలో వదులుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం,పరిశ్రమ నుంచి వదిలిన పొగ కాలుష్యం వల్ల రోడ్డుపై పాదాచారులు వాహనదారులు వెళ్లాలంటే పొగ కాలుష్యం మంచు రూపంలో కమ్ముకుందని తెలిపారు. ఒక కాలుష్యం వల్ల కల్లాకల్, గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పి సి బి ఈ ఈ వివరణ కళ్ళకల్, మహాలక్ష్మి ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ పై మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు. ఎవరైనా గ్రామస్తులు పొల్యూషన్ వెదజల్లే పరిశ్రమపై ఫిర్యాదు చేస్తే పరిశ్రమపై తగు చర్యలు తీసుకొని. పొగ కాలుష్యం వెదజల్లకుండా నివారించేందుకు నోటీసులు జారీ చేస్తామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కుమార్ పాటక్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి రైతు మృతి



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 28 ప్రమాదవశాత్తు రైతు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో బుధవారం రోజున చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొట్టాల గ్రామానికి చెందిన కొడగండ్ల ప్రభాకర్ 50 సంవత్సరాలు మంగళవారం రోజున పొలం వద్దకు వెళ్ళొస్తానని ఇంట్లో సమా చారం ఇచ్చి వెళ్లాడు రాత్రి వరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం నుండి ప్రభాకర్ ఆచూకీ కోసం వెతుకుతున్న తరుణంలో గ్రామంలోని చౌదరి చెరువులో ప్రభా కర్ మృతదేహం చేపల కోసం వేసిన వలలో చిక్కుకుంది వెంట నే ప్రభాకర్ మృతదేహాన్ని గ్రామస్తులు చెరువులో నుండి బయ టకు తీశారు మృతుడు ప్రభాకర్ కు భార్య సుశీల ఇద్దరు కుమా ర్తెలు ఉన్నారు సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు

* విద్యార్థులే ఉపాధ్యాయులను వేల



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 28 మండలం రాజిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధన నేర్పించారు. డిఈవోగా దోసలు దీపిక, ఎంఈఓ గా సిద్ధార్థ నాయక్, ఎంఈఓ గా మంతరి నవ్య శ్రీ, ఉపాధ్యాయులుగా కీర్తన, అర్చన, యాస్మిన్, ప్రవళిక, సాయి ప్రణీత్, జయానంద్, ధనుష్, సిద్దు, అశోక్, రామ్ చరణ్, సిద్దూ, అటెండర్ గా రెడ్యా ఒకరోజు విధులు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం మహేందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు గురువును దైవంతో భావించి బాగా చదివినప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. క్రమశిక్షణతో చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించడమే కాకుండా చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేందర్ విద్యార్థుల తరగతి గదులను తనిఖీ చేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు నవాజ్, నాగరాజు, సుజాత విద్యార్థులు ఉన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాదించాలి

* డి ఈ ఓ రాధకిషన్



మెదక్ ప్రజాజ్యోతి : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఈవో ప్రొఫెసర్ రాధాకిషన్ మరియు డిఎస్ఓ రాజిరెడ్డి విచ్చేసి విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా చదవాలని సూచించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా 55 ప్రదర్శనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు రేఖా, సైన్స్ ఉపాధ్యాయులు పుష్పలత, అరుణ , అతియా ఖానం మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

## ఆటు పోట్లను అధిగమించి దేశ రక్షణ





* ఇరవై ఏళ్ళ సేవ ముగించుకొని రిటైర్ కానున్న సిపాయి
* విధి నిర్వహణలో నీల చంద్రం

రాయపోల్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : రెండు దశాబ్దాల పాటు ఎన్నో ఆటు పోట్లు ధైర్యంగా ఎదుర్కొని దిగ్విజయంగా దేశ సేవలో పాల్గొన్న ఓ సైనికుడు నేడు పదవీ విరమణ చేయనున్నాడు సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని ఓ మారుమూల గ్రామమైన అనాజీపూర్ గ్రామానికి చెందిన నీల చంద్రం మధ్యతరగతి రైతు కుటుంబంలో చిన్నవాడు అయినా నీల చంద్రం ప్రాథమిక విద్య అనాజీపూర్ గ్రామంలో చదువుకొని ఆ తర్వాత గజ్వేల్ లో కాలేజీలో ఎంపీసీ చదివి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గజ్వేల్ లో బీఎస్సీ సెకండియర్ చదువుతుండగా ఎలాంటి కోచింగ్ లేకుండానే స్వయం కృషితో ఆర్మీలో సైనికుడిగా చేరాడు సైనికుడిగా పందొమ్మిది ఏళ్ల క్రితం ఆర్మీలో చేరి దేశ రక్షణలో భాగస్వామ్యుడయ్యారు. 2006లో ఆర్మీ ఉద్యోగంలో చేరాడు మొదట్లో జమ్మూ కాశ్మీర్ లోని లడక్‌లో విధులు నిర్వహించారు. అనంతరం 2008లో అత్యంత క్లిష్టమైన రాష్ట్రీయ రైఫిల్స్‌లో ఎంపికై రాజౌరీ పూంచ్ జిల్లాల్లో పనిచేశారు. ఆ సమయంలో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పలు ఆపరేషన్‌లో పాల్గొన్న సమయంలో తోటి జవాన్లు అమరులైనా పట్టుదలతో విధులు నిర్వహించారు. ఆర్మీలో సుమారు 20 ఏళ్ల పాటు దిగ్విజయంగా సేవలు చేసిన ఆయన ఈ నెల 29న పదవీ విరమణ చేయనున్నారు. చంద్రంను స్పూర్తిగా తీసుకొన్న తన అక్క కొడుకులు ఆంజనేయులు, నందీశ్వర్‌లు ఇటీవలనే ఆర్మీలో చేరి దేశ సేవ చేస్తున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



జగదేవపూర్, ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): మండల కేంద్రమైన జగదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్య బోధన నిర్వహించారు. డి ఈ ఓ గా రాకేష్, ఎంఈఓ గా రామ్ చరణ్, ప్రధానోపాధ్యాయులుగా భాను ప్రసాద్ వ్యవహరించారు. అలాగే తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



రాయపోల్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా డీఈవోగా బి.దీక్షిత్ ఎంఈఓగా ఆర్. కర్ణాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రవ్య, పిఈటిలుగా బన్ని, తరుణ్ మిగితా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకు వెళ్ళినప్పుడు ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటారని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నంత శిఖరాలకు ఎదిగేందుకు పాఠశాల పునాది లాంటిదని అన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కిచ్చుగారి కృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, జ్యోతి, లక్ష్మి, నవనీత సి అర్ పి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

మద్దూరు ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ



చేర్యాల(మద్దూర్)ప్రజాజ్యోతి: జాలపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి రోడ్డు వేసి వాగు నుండి అలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రాగా దూల్మిట్ట ఆర్ఐ ఐలయ్య, సిబ్బంది మద్దూరు పోలీస్ సిబ్బంది కలిసి బుధవారం బాటను జెసిబి తో తొలగించారు.ఈ సందర్భం గా మద్దూరు ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ మాట్లాడుతూ మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అ నుమతి లేకుండా అక్రమంగా వాగుల్లలో నుండి ఇసుక తరలించినట్లయితే వ్యక్తులపై వాహనాలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా జరుగు తున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన సద రు వ్యక్తుల యొక్క పేర్లు గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌కి మాతృ వియోగం

చేర్యాల ప్రజాజ్యోతి: చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప శ్రీధర్ రెడ్డి మాతృమూర్తి పీర్లపల్లి లక్ష్మి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే వారి స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా బక్రీ చేప్రాల్ గ్రామానికి చేరుకున్నారు. మృతురాలి లక్ష్మి భౌతికకాయం పై పూల మాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో కాపీయింగ్ జరిగితే కఠిన చర్యలు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షల్లో కాపీయింగ్ జరిగినట్లయితే ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడుగగా, ఈ పరీక్ష కేంద్రంలో 593 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 28 మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్ కు సమాధానమిచ్చారు. ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులు కాపీయింగ్ కు పాల్పడకుండా



ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. కాపీయింగ్, విద్యార్థులు ఒకరికి ఒకరు చూసి రాసుకోవడం, బిట్స్ క్వశ్చన్ లకు సిబ్బంది సహకరించినట్లయితే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ తో పాటు స్థానిక తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

## కొడంగల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎన్నికల కోడ్

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గిడ్డంగి ఆవరణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహబూబ్ నగర్ శాసనమండలి ఎన్నికను పురస్కరించుకొని జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొమ్మరాస్ పేట్ , దౌల్తాబాద్, దుద్యాల్ మండలాలకు ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందన్నారు. మహబూబ్ నగర్ శాసనమండలి ఎన్నికకు సంబంధించి కొడంగల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రంలో 55 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి, షెడ్యూల్ పత్రాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలనపై ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఎం.సుధీర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్పో : నేటి బాలలే రేపటి సైంటిస్టులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): శ్రీ చైతన్య పాఠశాల శేరిలింగంపల్లి శాఖ లో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎక్స్పో నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్యాంసుందర్ సాగర్ పాల్గొని విద్యార్థులు తయారుచేసినటువంటి వివిధ నమూనాలను ఆసక్తిగా తిలకిస్తూ వాటి పనితీరు ను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీయడానికి ఇవి ఎంతగానో తోడ్పడుతాయని. నేటి బాలలే రేపటి సైంటిస్టులు అని ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులందరూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను కనబరచడం అభినందనీయమని,రాబోయే కాలంలో విద్యార్థులు గొప్ప సైంటిస్టులుగా కావాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో బోధనతోపాటు, విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించుకొని వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి ప్రసాద్ తో పాటు ఏజీఎం శివరామకృష్ణ, ప్రాంతీయ ఇంచార్జ్ పద్మజ, జోనల్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, అకాడమిక్ డీన్ శివ నారాయణ, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లోని మేధాశక్తిని గుర్తించాలి

- సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు
- విద్యార్థుల నైపుణ్యతను గుర్తించేదే సైన్స్ ఫెయిర్
- పాఠశాల ప్రిన్సిపల్ మదర్,చైర్మన్ శ్రీధర్,

తాండూర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి:- జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని తాండూర్ పట్టణం ఆదర్శనగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్



మదర్, పాఠశాల చైర్మన్ శ్రీధర్ ల నేతృత్వంలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా సైంటిస్ట్ డా,సుష్మాకళా శెట్టి, ఫిజియోథెరాపీ డాక్టర్ రిజ్వానా లు హాజరై విద్యార్థులు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించి ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు మరింతగా ప్రోత్సహించారు. దాదాపుగా 200 లకు పైగా ప్రయోగాలు చేసి అందరినీ అబ్బురపరిచారు. అందులో ఆర్టిఫీషియల్, ఇంటెలిజెన్స్, నాసా విద్యార్థుల ప్రాజెక్ట్ లు పాంజీయం వంటి ప్రయోగాలు చేయడంతో అతిథులు తల్లిదండ్రులను అబ్బురపరిచాయి. అనంతరం సైన్స్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. జాతీయ సైన్స్ ఫెయిర్ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమాన్ని



పురస్కరించుకొని ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం వెంకట్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్ వీరస్వామిలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ శివరాం రెడ్డి , సి బ్యాచ్ ఇంచార్జ్ అనన్య, నాసా ఇంఛార్జి ఇర్ఫాన ,ప్రైమరీ ,ప్రీ ప్రైమరీ ఇంఛార్జి ఉపాధ్యాయురాలు సుమేరా, సైన్స్ ఉపాధ్యాయులు అశ్విని, శ్రీనివాస్, విజయలక్ష్మి, పద్మశ్రీ,అనిత, ప్రవీణ, అర్చన, విజయ్ కుమార్, షబ్బీర్, వెంకటేశం,సంజీవ్ ,జనార్ధన్ , శివశంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్

ఒంటెద్దు పోకడాలు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదు

యాలాల్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి గౌరవ ఎమ్మెల్యే గారికి సమాచారం లేకుండా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న యాలాల మండల మాజీ జడ్పిటిసి సిద్రాల గుణం ఎమ్మెల్యేకు, మరియు యాలాల మండల నాయకులకు లేదన్నారు. ఎందుకంటే కేవలం ఎక్కడ అవసరం ఉంటుందో అక్కడ మీరు ఉంటారన్నారు. అది యావత్తు తాండూర్



శ్రీనివాస్, మరియు మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం స్వార్థపూరిత రాజకీయాలకు పరాకాష్టగా నిలిచిందని పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం యానాల మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... కేవలం మీ స్వార్థపూరితకమైన రాజకీయం కోసం ఈరోజు ఎమ్మెల్సీ ప్రోద్భలంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు కానీ కాంగ్రెస్ పార్టీలో విధి విధానం మరియు క్రియాశీల పద్ధతి ఉంటుందని మరిచారన్నారు.

సీనియర్ నాయకులని వీర్రవీగితే యాలాల మండల ప్రజలు మీకు తగిన గూడపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.

క్రమశిక్షణకు మారుపేరైనటువంటి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అధ్యక్షతన తాండూరు నియోజకవర్గ నాయకులు, ప్రజలు వారి నాయకత్వంలో నడుస్తున్నారన్నారు. ఇలాంటి తప్పుడు నాయకుల వల్ల కాంగ్రెస్ పార్టీకి మచ్చ తెచ్చే రకంగా మీరు ఉన్నారన్నారు. ఇలాంటి నాయకుల్ని సహించే నియోజకవర్గ ప్రజలకు తెలుసు కాంగ్రెస్ ప్రతినిధులకు కార్యకర్తలకు తెలుసన్నారు. మీలాంటి వారి వల్ల కాంగ్రెస్ పార్టీకి గాని, ఎమ్మెల్యేకు గాని ఎలాంటి ఉపయోగం లేదన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి నాయకత్వంలో తాండూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. కేవలం మహేందర్ రెడ్డి బలం చూసుకొని రాజకీయం చేస్తానంటే ఇది సబబు కాదన్నారు. ప్రజాక్షేత్రంలో ఉన్నాం కాబట్టి ప్రజలకు మనందరం జవాబుదారీగా ఉండాలన్నారు. స్వార్థం కోసం ఇలా చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సిరెడ్డి , వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ నెంబర్ అధ్యక్షులు అక్బర్ బాబా , బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే. హనుమంతు, గురురాజ్ జోషి, మహిపాల్, రాపోలు నాగయ్య, గంతల్ మైనుద్దీన్, హైమద్, నాగప్ప, కాసిం, బాసిద్, ఆశప్ప కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

సీనియర్ న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్

కందావాడ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమం

చేవెళ్ల ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి): విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సీనియర్ న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు. చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ సమక్షంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది గౌండ్ల క్రిష్ణ గౌడ్,గ్రామ పెద్దలూ శేరి సాయిరెడ్డి పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలలు శాస్త్రవేత్తలుగా ఎదిగి భవిష్యత్ లో నూతన ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. పిల్లలు చిన్న వయసులో మెదడుకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చని తెలిపారు. దేశ అభివృద్ధి ఒక శాస్త్ర సాంకేతిక రంగాలపై మాత్రమే ఆధారపడి ఉందని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా వ్యాస రచన,క్విజ్,రంగోలి, పోస్టర్ ప్రదర్శనలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయకృష్ణ , దర్శన్ గౌడ్, వసంత, నరేందర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా నిజమైన పేదవానికి ఉండనీకే ఇల్లే లేదు సిపిఐ రామకృష్ణ

సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం టెలికం నగర్ శాఖ సమావేశం లో జట్టి శ్రీనివాస్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని100 సంవత్సరాలకు దగ్గరలో ఉన్న మనం నిజమైన పేదవానికి ఉండడానికి ఇల్లే లేని దుస్థితి ఉందని సిపిఐ రామకృష్ణ అన్నారు. మన భారతదేశంలో పేదవాడు పేదవాడు గానే ఉన్నాడు. ధనవంతుడు ధనవంతుడు గానె పెరిగిపోతున్నారు. బడి ఈడు పిల్లలు బడికి దూరమై



కంపెనీలలో,కారా□నాల్లో మగ్గుతున్నారు. గ్రామాలు విడిచి పట్టణాలకు వలస వెళుతున్నారు. హైదరాబాద్ మహా నగరానికి పొట్ట చేతుల పట్టుకొని గత 20 సంవత్సరాల క్రితం వలస వచ్చి టెలికాప్ నగర్ లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇంటి స్థలాలు వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో కుంటలు చెరువులు ప్రభుత్వ భూములు అన్యాకాంతమైతుంటే తమకేమీ పట్టనట్లు దిక్కులు చూస్తున్న అధికారులు.. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడ వలసిన అధికారంలే కబ్జాదారుల కొమ్ముకాస్తున్నారు. కబ్జాకు గురైన భూములను గుర్తించి స్వాధీనం చేసుకోకపోతే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పేద ప్రజలకు గుడిసెలు వేపిస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూతన శాఖ కార్యదర్శిలుగా చంద్రమ్మ,కృష్ణ లనూ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సంఘం మండల కార్యదర్శి ఎస్ కొండలయ్య ఏఐవైఎఫ్ శేలింగంపల్లి కార్యదర్శి జె శ్రీనివాస్. ఆఫీస్ పెట్ ప్రేమ్ నగర్ కార్యదర్శి బి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా గ్రామదేవతల ఆలయ పునర్ నిర్మాణాలు

గ్రామ దేవతల ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్

కొత్తూరు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) శరవేగంగా గ్రామదేవతల ఆలయ పునర్ నిర్మాణాలు చేపట్టారు. కొత్తూరు మున్సిపాలిటీలో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తుల సహకారంతో గ్రామదేవతల ఆలయాలు పునర్నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగా బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మైసమ్మ ఆలయ గోపురం నిర్మాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోపురం నిర్మాణం చేపట్టారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. కొత్తూరు పురపాలికలో పునర్ నిర్మాణం చేపట్టిన గ్రామదేవతల ఆలయాలలో



ముఖ్యమైన ఘట్టం గోపురం నిర్మాణం ఇట్టి నిర్మాణానికి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి గోపురం నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామదేవతల ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ విధిగా పాలు పంచుకోని గ్రామదేవతల ఆశీస్సులకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్,సదానందం గౌడ్,బి యాదయ్య,నాగరాజు చారి,జె కృష్ణయ్య,జె విజయ్ గౌడ్,విష్ణు చారి,జె శివ, శ్రీనివాస్ రెడ్డి,బి కృష్ణ,కె అంజనేయులు,శ్రీనివాస్ చారి, రవి నాయక్,రాఘవేందర్ యాదవ్,జె జంగయ్య,వి సిద్దు మాస్టర్,చిన్నారెడ్డి,ప్రవీణ్, లక్ష్మణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సులకు సేవానంది జాతీయ విశిష్ట ప్రతిభా రత్న అవార్డులు

**ఘనంగా 'ఆల్ ద బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ' 19వ వార్షికోత్సవం**
**హాజరైన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య**
**అలరించిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : దవాఖానలలో రోగులకు నర్సులు చేస్తున్న సేవలు వెల కట్టలేనివని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య అన్నారు. ఆల్ ద బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ 19వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో నీలోఫర్ దవఖానలో విధి నిర్వహణలో విశేష సేవలందిస్తున్న పలువురు నర్సులకు సేవానంది జాతీయ ఆవార్డులు, విశిష్ట ప్రతిభా రత్న అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వైద్యులు, నర్సులు సాహసోపేతంగా బాధ్యతలను నిర్వర్తించి సమాజంలో గొప్ప సేవాతత్పరులుగా నిలిచిపోయారని అన్నారు.



వారి సేవలకు గుర్తింపుగా అవార్డులు ప్రదానం చేయడం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఏసీ చైర్మన్ మందాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నారాయణ, దైవజ్ఞశర్మ, పి.కృష్ణదేశిషు, కూచిపూడి నృత్య గురువు డాక్టర్ ఎస్పీ భారతి, కొరియోగ్రాఫర్ ఇ.సూర్యతేజ సుబ్రాంత్, నిర్వాహకులు లయన్ డాక్టర్ ఇఎస్ సూర్య నారాయణ మూర్తి, నిలోఫర్ హాస్పిటల్ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## శాస్త్ర విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త సివి రామన్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : భారతీయ శాస్త్ర విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త, నోబెల్ గ్రహీత సివి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతిఏటా ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో బుదవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన విజ్ఞానశాస్త్ర ప్రదర్శనకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి ప్రతిభకు పదును పెట్టడానికి ఈ ప్రదర్శన ఎంతగానో తోడ్పడుతుంది అని, విద్యార్థులు చేసిన సాంకేతిక ,సాంస్కృతిక, పర్యావరణ ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినదించి ఎంతగానో మెచ్చుకున్నారు.



విజ్ఞానశాస్త్రహాప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు, నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీ. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక చక్కటి వేదిక అని, ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుంది, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుంది. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగుతుంది. అనేక నమూనాల ప్రదర్శనను చూచిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుంది. ఇది సందర్శించిన వారికి విజ్ఞానశాస్త్రం ఏమిచేయగలదో అర్థమవుతుంది అని. ఎగ్జిబిషన్ కంటెంట్ లో భాగంగా పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనాలను నేపథ్యము విజ్ఞానశాస్త్ర ప్రదర్శన ముందు ఆకర్షణీయంగా ప్రదర్శించవచ్చు. ప్రదర్శించిన విషయం పరిశోధన సమయంలో విద్యార్థులు కృషి చేసిన అంశాలను కలిగి ఉంటుంది. ఇది పరిశోధన పనుల పరిధిని, ఒక ప్రయోగంలో జరిగిన సంఘటనల వివరాలను చూపుతుంది. ప్రదర్శించబడిన కంటెంట్ తో, సైన్స్ ఎగ్జిబిషన్ను చూసే సందర్శకులు విద్యార్థులు చేసిన పని యొక్క దృఢమైన, సంభావిత దృష్టాంతాన్ని కలిగి ఉంటారు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రదర్శనకు విచ్చేసిన తల్లిదండ్రులు, విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను చూసి ఆనందం వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు, మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్ , కాశినాథ్ యాదవ్,చంద్రమోహన్ సాగర్, విద్య సాగర్, యశ్వంత్, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రసవత్తరంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక

- బహిరంగంగానే ఓటింగ్ ఒక్క వోటుతో గెలుపు
- విజయ ధంకేతం మ్రోగించిన 36 వార్డు కౌన్సిలర్ అడువాల జ్యోతిలక్ష్మణ్
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఓటు వేసిన నెగ్గని బీఆర్ఎస్ అభ్యర్థి
- వెనుదిరిగిన ఎమ్మెల్యే, విప్ ధిక్కరించిన బీఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు





**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. మున్సిపల్ చైర్ పర్సన్ కుర్చీ కాలి కావడంతో ఎన్నిక నిర్వహించవలసిన అవసరం ఏర్పడింది. బుధవారం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి 36 వార్డు కౌన్సిలర్ అడువాల జ్యోతికి కాంగ్రెస్ బీఆర్ఎస్ బీజేపీ ఇండిపెండెంట్ ఎంఐఎం పార్టీలకు చెందిన సభ్యులు 24 వోట్లు వేయగా ఒక్క ఓటుతో విజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థి సమిండ్ల వాణికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఒక్క ఓటుతో కలుపుకోని 23 ఓట్లు వచ్చిన ఓటమి తప్పలేదు. ఒక్క వోటు జ్యోతికి ఎక్కువ రావడంతో ఎలక్షన్ అధికారి జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి గెలుపును ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు కట్టబెట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని అంకిత భావంతో పని చేస్తూ అందరిని కలుపుకొని పోతూ పట్టణ అభివృద్ధికి పాటుపడుతనని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్వగృహానికి వెల్లి కాంగ్రెస్ నేతలతో ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

– అల్లిపూర్‌లో 5 లక్షల సిసిరోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అల్లిపూర్ గ్రామంలో మట్టి రోడ్డు అనేది లేకుండా అన్ని సిసి రోడ్లను సిసి డ్రైనేజీలను చేసి చూపెడతానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు బుధవారం మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేయనున్న సిసి రోడ్డుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తాను గడపగడపకు వచ్చినప్పుడు ప్రజలందరి సమస్యలు విన్నానని ఐదు సంవత్సరాల కాలంలో అన్ని సమస్యలను పరిష్కారం చేస్తాను అన్నారు ఈ సందర్భంగా మంచినీటి వసతి కల్పించాలని ఇబ్బంది అవుతుందని మహిళలు ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకురాగా మంచినీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టుతానని హామీ ఇచ్చారు అన్ని అభివృద్ధి పనులు చేశాకే తిరిగి మిమ్మల్ని ఓట్లు అడుగుతానని ఎమ్మెల్యే విజయ రమణారావు మహిళలలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు మినుపాల స్వరూప ప్రకాష్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ గ్రామ ప్రత్యేక అధికారి సతీష్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు కాంట్రాక్టర్ కిరణ్ గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ యూత్ అధ్యక్షులు రాకేష్ రాజిరెడ్డి తో పాటు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

– జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మూద్





**జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -28:** పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, ప్రత్యేక అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మూద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మూద్ రామగుండంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల స్కూళ్లను పర్యటించి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధమైనందుకు వారికి కల్పిస్తున్న వసతులు, విద్యార్థుల చదువు తదితర అంశాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మూద్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలలో వంద శాతం రిజల్ట్స్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సాధించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని ప్రధాన ఉపాధ్యాయులకు, సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని, ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వంటగది, స్టాక్ రూమ్, ఆహార పదార్థాలను తనిఖీ చేసి, విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు, వార్డెన్ లకు సూచించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు, వార్డెన్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఉర్దూ గ్రేడ్ టు ఆఫీసర్/ సూపరింటెండెంట్ ఫర్హానాజ్, సయ్యద్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నూతన
# మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

– పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా నియామకం అయిన గాజుల లక్ష్మి రాజమల్లు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గాజుల లక్ష్మీ రాజమల్లుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణాన్ని గత పాలకులు సవతి తల్లి ప్రేమ చూపడంతో అభివృద్ధికి నోచుకోలేదని మాజీ దివంగత ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సిసి రోడ్లు నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తామని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యురాలు మినుపాల స్వరూప ప్రకాష్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్ దామోదర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నేతలు అమీరిశెట్టి రాజలింగం కుమార్ కిషోర్ ప న్నల రామన్న అమిరిశెట్టి తిరుపతి ముస్త్యాల రవీందర్ ఆరేపల్లి కిరణ్ బిరుదు కృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కౌన్సిలర్లు దున్నపోతుల రాజయ్య చింతల సునీత నిషాద్ ఖా తూన్ ఉట్ల వరప్రదీప్ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



**కథలాపూర్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** పదో తరగతి విద్యార్థులకు బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. అంబారీపేట గ్రామంలో టెన్త్ విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేస్తూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో అంబారి పేట మాజీ సర్పంచ్, గోపి శ్రీను, పాఠశాల అధ్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు జవాజి రవి, ఆది రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 28:** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని కల్వల క్యాంప్ లోని అలువేలు మంగ పద్మావతి సమేత శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆధ్యాయనోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావుకి ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు, టిఎన్జివో వారు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి స్వామి వారి ప్రతిమను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి భక్తులు, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో అరుదైన అవార్డు దక్కించుకున్న
# సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి)** డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు అందజేస్తున్న అరుదైన ఇన్స్పైర్ అవార్డ్స్ - ఏంఏఎన్ఏ కే అవార్డు సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అందజేశారు. ఇట్టి అవార్డు 7వ తరగతికి చెందిన గౌరవ్ మాలిక్ ,10వ తరగతికి చెందిన కనుకుల తేజస్విని లకు అందజేశారు. వారికి సర్టిఫికెట్ తోపాటు 10వేల రూపాయల నగదు బహుమతి అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలోనే సెయింట్ మెరీస్ పాఠశాల విద్యార్థులు ఇట్టి అవార్డు దక్కించుకోవడం చాలా ఆనందాన్ని ఇస్తుందన్నారు. వీరు డిస్ట్రిక్ట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ కు అర్హత సాదించారన్నారు. అనంతరం అవార్డు అందుకున్న విద్యార్థులను ఫాదర్ అశోక్ తోపాటు అసిస్టెంట్ ఫాదర్ వినయ్, ఉపాధ్యాయులు సంపత్, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

# మొదటిరోజు ఇంటర్ పరీక్షలకు 94.44 శాతం విద్యార్థులు హాజరు

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– పెద్దపల్లి మున్సిపాలిటీలోని ఐదు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి

– సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -28:** ఇంటర్ పరీక్షల మొదటి రోజు పెద్దపెల్లి జిల్లాలో 94.44 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, ఉర్దూ, అరబిక్ , హిందీ, సంస్కృతం మొదలగు పరీక్షలు జరిగాయని, జనరల్, వొకేషనల్ కలిపి 5636 మంది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాయాల్సి ఉండగా, 5323 మంది హాజరయ్యారని, జనరల్ అభ్యర్థులు 4464 మందికి గాను 4253 మంది హాజరు కాగా, 211 మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1172 మందికి గాను 1070 మంది హాజరు కాగా 102 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఈ రోజు 94.44 శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని , ప్రశాంతంగా పరీక్ష జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో ఉన్న ఐదు పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని కల్పన తనిఖీ చేసి ఇంటర్ పరీక్షలు జరిగే తీరును పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ఏకగ్రీవ ఎన్నిక

– ప్రమాణ స్వీకారం చేయించిన ఆర్డిఓ మధుమోహన్



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల లక్ష్మి రాజమల్లు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ మధుమోహన్ ఆధ్వర్యంలో ఫోరం ఉండడంతో ఎన్నిక నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించారు కౌన్సిల్ సమావేశ మందిరంలో గాజుల లక్ష్మిని మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏడవ వార్డు కౌన్సిలర్ కూకట్ల గోపి ప్రతిపాదించగా 13వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ ప్రతిపాదించడంతో చైర్మన్ పదవికి ఎవరు ఆసక్తి చూపకపోవడంతో గాజుల లక్ష్మీ రాజమల్లును మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ ప్రకటించారు చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లును ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం కౌన్సిలర్లు గాజుల లక్ష్మీ రాజమల్లుకు శుభాకాంక్షలు తెలిపారు కౌన్సిలర్లు ముత్యం సునీత పారుపల్లి జ్ఞానేశ్వరి గైరాజరయ్యారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తో పాటు మేనేజర్ హలీముద్దీన్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కౌన్సిలర్లు చింతల సునీత ఖాతూన్ రఫిక్ గొట్టం లక్ష్మి అనుమల అరుణ పసిడ్ల మమత దున్నపోతుల రాజయ్య ఉట్ల వరప్రదీప్ గుర్రాల శ్రీనివాస్ రేవల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలన సందర్శిన

## రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 28:** గోదావరిఖని లోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., సందర్శించి పోలీస్ బందోబస్త్, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష నిర్వహణకు అధికారులు తీసుకొంటున్న చర్యలను పర్యవేక్షణ చేసి అధికారులకు పలు సూచనలు ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలన్నారు. పరీక్షా సెంటర్స్ వద్ద ప్రజలు గుమిగూడ వద్దు అని ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– 10వ తరగతి పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలి

– విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం అలవర్చాలి

– సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కేజీబీవీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -28:** విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. కేజిబివి పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 10వ తరగతి పరీక్షల సన్నదతపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల జీవిత ఆశయాలు, కుటుంబ నేపథ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు రూపోందించిన ఎగ్జిబిట్లను కలెక్టర్ పరిశీలించారు. సైయిన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకించి ఒక్కో ప్రదర్శన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ కలెక్టర్ వారి అవగాహనను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తరగతి గదులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతాయని, విద్యార్థి దశ నుంచి ప్రతి అంశంపై మంచి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పకడ్బందీగా సన్నద్ధం కావాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి ఫలితాలను సాధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయత అలవర్చేలా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధన చేయాలని, విద్యార్థులు ప్రతి విషయంపై ప్రశ్నలు లేవనెత్తి, రోజుకో కొత్త అంశాన్ని నేర్చుకోవడానికి ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని వారికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి ఎం. స్వరూప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయిన సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రామవరం నందు గల ఎస్సార్ జూనియర్ కళాశాల నందు గల



పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.

## ఉజ్వల భవిష్యత్తుకు పునాది పదవ తరగతి పరీక్షలు..

**మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం అవ్వండి..**
**ఐటిడిఏ పీఓ ప్రతీక్ జైన్...**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు పబ్లిక్ పరిసరాలు రాస్తున్నానని మనుసు దృక్పథ్యంతో పరీక్షలు బాగా రాసి, ఏ గ్రేడ్ లో పాస్ కావాలని ఐటీడీఏ ప్రాజెక్ట్



అధికారి ప్రతీక్ జైన్ బుధవారం ఒక ప్రకటన లో కోరారు. గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానన్నారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా రాసేందుకు సంబంధిత ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేశారని, విద్యార్థులు ఎలాంటి ఒత్తుళ్లకు, భయపడవద్దని, నిర్భయంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 55 ఆశ్రమ పాఠశాలలు, 21 వసతి గృహాలు, 3 బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు, మొత్తం 79 ఇన్స్టిట్యూషన్లలో 2591 మంది పదవ తరగతి గిరిజన విద్యార్థిని విద్యార్థులు పరీశీల రాస్తున్నందున, సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు,హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నా విద్యార్థిని, విద్యార్థులు తాగునీటి సౌకర్యం, అవస్థకు గురైతే తగిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు ప్రశాంతంగా తెలిపారు.

## మాలోత్ కైలా కుటుంబాన్ని అండగా ఉంటాం అన్న బిజెపి నాయకులు

కొణిజర్ల ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

కొణిజర్ల మండలం రామ నర్సనగర్ గ్రామానికి చెందిన మాలోత్ కైలా ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మరణించారు. ఈ మేరకు మాలోత్ కైలా కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షులు తుప్పతి మల్లికార్జున్ మరియు బిజెపి జిల్లా కార్యదర్శి బండారు నరేష్ అడ్వకేట్ పరామర్శించి . బిజెపి పార్టీ మీ కుటుంబానికి అండగా



ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాలోత్ కైలా కుటుంబానికి 50కేజీల బియ్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రమనరసయ్య నగర్ బూత్ అధ్యక్షుడు గుగులోత్ కుమార్, జోగు వీరభద్రం , గుగులోత్ అశోక్, సూర్యచంద్, ఆంగోత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి అభివృద్ధికి సైన్స్ దోహదం

కూసుమంచి ఉన్నత పాఠశాల
ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి

కూసుమంచి పిబ్రవరి28 ప్రజా జ్యోతి

మానవాళి అభివృద్ధికి సైన్స్ చాలా దోహద పడిందని కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి అన్నారు. బుధవారం పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా





హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ప్రత్యేక అభిరుచి పెంపొందించుకున్నట్లయితే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. సైన్స్ అభివృద్ధి చెందడం వల్ల మానవ జీవితంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పోను ప్రారంభించారు. విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుక న్నాయి. విద్యార్థులు శాస్త్రవేత్తల రూపాల మాస్కులతో అలరించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు అప్పారావు మ్యాజిక్ షో అలరించింది. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీది నియంతపాలన...

ప్రజాస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తుంది...
జాతీయ ఐక్యత మహాసభలను విజయవంతం చేయాలి...

అశ్వారావుపేట, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:

కేంద్రంలోని మోడీ ఆధ్వర్యంలో నియంతపాలన సాగుతుందని ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను



తుంగలోతొక్కుతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ మండిపడ్డారు. మార్చి 3,4,5 తేదీలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరగనున్న మహాసభలకు తరలిరావాలని, అందుకు అనుగుణంగా మనలోనే కార్యకర్తలను సమయత్వం చేసేందుకు పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలతో కలిసి గోకినేపల్లి ప్రభాకర్ పార్టీ జెండాను ఊపి వినాయకపురం నుండి అశ్వారావుపేట వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా నాయకుడు తంగాల కన్నయ్య అధ్యక్షతన జరిగిన సభలో గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశం ఒక నియంత ఆధ్వర్యంలో కర్కాసిక పాలన దిశగా



సాగుతుందని ఇటువంటి సమయంలో దేశంలో బలమైన విప్లవ పార్టీ నిర్మాణం అవసరమన్నారు. అందుకు అనుగుణంగా మార్చి 3న భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సభకు వేలాదిగా విప్లవ అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ సభ్యుడు ధర్ముల శ్రీరాములు పార్టీ మండల కమిటీ సభ్యుడు కారం మల్లేష్ కుంజ అర్జున్ బానిస లక్ష్మణరావు మడకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి

బూర్గంపాడు మండలం కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంత వాతావరణంలో



ప్రారంభమయ్యాయి. నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు .ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష సమయం. కాగా ఈ పరీక్ష కేంద్రంలో మొత్తం 296 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 285 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు 11 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపర్డెంట్ చిన్నా తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు గురుకులం మైనారిటీ గురుకులం విద్యార్థులు ఈ పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్నారని తెలిపారు %శ్రీ%.సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించారు పరిష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేశారు ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు డివో వెంకన్న తో పాటు 17మంది ఇన్విజిలేటర్లు ఇద్దరు స్క్వాడ్ ను ఏర్పాటు చేశారు. ఎస్ఐ సుమన్ పరీక్షా కేంద్రం వద్ద ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు

## విద్యార్థినుల అభ్యున్నతే రోటరీ లక్ష్యం ...

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి

"వెల్జాన్" ప్రాజెక్టు పేరుతో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి సహకారంతో రూరల్ తెలంగాణ వ్యాప్తంగా వెయ్యి మంది విద్యార్థినిలకు వెయ్యి సైకిళ్లు ఉచితంగా అందజేస్తున్నట్టు అందులో భాగంగానే రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం నాగినేనిప్రోలు





రెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 6గురు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు బహుకరించడం జరిగిందని ముఖ్య అతిథిగా పాల్గొన్న రోటరీ ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర మరియు గుంటూరు ప్రకాశం జిల్లాల గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఉద్ఘాటించారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ, విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధి కోసం తమ రోటరీ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉందని, అందులో భాగంగానే ఈరోజు నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్య అభ్యసిస్తున్న కోట శరణ్య, మద్దిబోయిన అనుశ్రీ, చెక్క సంగీత గోనెల సంజన కోట నీహారిక రూప లకు 6 సైకిళ్లను ఉచితంగా అందజేయడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులు చదువు మీద శ్రద్ధ పెట్టి తమ ఆకాంక్షలతో పాటుగా తల్లిదండ్రుల ఆకాంక్షలను కూడా నెరవేర్చాలని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఉద్బోదించారు. విద్య వైద్యం ఆరోగ్యం సాగునీరు త్రాగునీరు పర్యావరణ పరిరక్షణ తల్లి పిల్లల సంరక్షణ కోసం తమ రోటరీ సంస్థ కట్టుబడి ఉందనీ, అందులో భాగంగానే అనేక సేవా కార్యక్రమాలు తమ సంస్థ ద్వారా జరుగుతున్నాయని, డా.శంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల శని, ఆదివారం16, 17 తేదీలలో రోటరీ మరియు ఆస్టర్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఆస్టర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం పేరుతో నాగినేని ప్రోలోని ప్రతి ఇంటికి డాక్టర్లు వెళ్లి సర్వే జరిపి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారనీ, రెడ్డిపాలెం గ్రామం పూర్తయిన తర్వాత బూర్గంపాడు మండలంలోని అన్ని గ్రామాలకు విస్తరిస్తామనీ, ఆ తర్వాత పినపాక నియోజకవర్గం మొత్తం మరియు భద్రాద్రి కొత్తగూడెం తో పాటుగా, అవి భాగ్య పాత ఖమ్మం జిల్లా మొత్తం ఈ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని విస్తరించి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, సేవలు అందిస్తామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డా.భూశిరెడ్డి శంకర్ రెడ్డి సతీమణి రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా ప్రథమ మహిళ శ్రీమతి అన్నపూర్ణ తో పాటు నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యధుసింహ రాజు, రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ ప్రెసిడెంట్ ఎలక్ట్, ఆయుర్వేద వైద్యులు డా.రమేష్ బాబు పూర్వ అధ్యక్షులు మంగళగిరి హనుమంతరావు సభ్యులు దేపంగి రామచంద్రరావు ఉపాధ్యాయులు బందు బాలకృష్ణ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులందరితో పాటు గ్రామస్తులు సూరెడ్డి సంధారెడ్డి బాదం అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ వెంచర్ పై కఠినచర్యలు: డిటిసిపిఓ ప్రసాద్.

కబ్జాకి గురైన ప్రభుత్వ భూమి పరిశీలన.
హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు.

ముదిగొండ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)

మండల కేంద్రమైన ముదిగొండ తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ముదిగొండ రెవెన్యూ సర్వేనెంబర్ 49,50 మధ్య ఉన్న కబ్జాకి గురైన



ప్రభుత్వ భూమిని డిటిసిపిఓ ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా అక్రమార్కులు కబ్జా చేసి కుంటలెక్క భూమిని రిజిస్టర్ చేసి విక్రయించిన భూమిని ఆయన నిశితంగా పరిశీలించారు.

ముదిగొండలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి భూమాఫియా, అక్రమార్కులు అనుమతి లేకుండా వెంచర్ వేసి,కుంటలు లెక్క వ్యవసాయ భూమిని రిజిస్టర్ చేసి విక్రయించుకొని దందా కొనసాగించిన విషయాన్ని ప్రజాజ్యోతి దినపత్రికలో పలుమార్లు వార్త కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే.ఈవార్త కథనానికి స్పందించిన రెవెన్యూ,పంచాయతీ అధికారులు కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు,బోర్డు ఈనెల 23న ఏర్పాటు చేసిన విషయం కూడా విధితమే.దీంతో రెచ్చిపోయిన అక్రమార్కులు రాత్రికి,రాత్రే హద్దులు,బోర్డును తొలగించారు.ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు హద్దులు,బోర్డును తొలగించిన విషయంపై ఈనెలన 24 ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రభుత్వ భూమిలో హద్దులు బోర్డు మాయం అనే వార్త కథనంను ప్రచురించడమైనది.ఈవార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు డిటిసిపిఓ ప్రసాద్ కబ్జా భూమిని సందర్శించి,పరిశీలించి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా లేఅవుట్లు వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించి,విక్రయించుకున్న అక్రమదారులపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ భూమిని అక్రమించుకొని రోడ్లు వేసి కుంటలు ప్లాట్లుగా విక్రయించిన విషయంపై నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ భూములు అక్రమిస్తే జైలుగతేనన్నారు.



ఆయన వెంట తాసిల్దార్ ఎర్రపాటి రామారావు,ఎంపిఓ పి సూర్యనారాయణ,ఆర్ఐ ఎస్కే వహీదాబేగం, మండల సర్వేయర్ ఉమామహేష్,పంచాయతీ కార్యదర్శి పి సంపత్ తదితరులు ఉన్నారు.

## సిపిఐఎం ఎల్ ప్రజాపంథా మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

కూసుమంచి పిబ్రవరి28 ప్రజా జ్యోతి

హిందుత్వ శక్తులను ఎదుర్కోవాలంటే ఒక అఖిల భారత ఐక్య పార్టీ అవసరం ఎంతైనా ఉందని, దీనిలో మూడు కమ్యూనిస్టు విప్లవ సంస్థల ఐక్య మహాసభ ఒక ముందడుగు అని, భవిష్యత్తులో మరింత బలపడి ఒక శక్తివంతమైన ఎక్కువ కంపాటిగా ఆర్భవిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఆర్ శివలింగం అన్నారు. 2024మార్చి 3,4,5ఖమ్మంలో జరిగే సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )ఆలిండియా యూనిటీ మహాసభలను,3న బహిరంగసభ, ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ, కూసుమంచి మండలం జక్కేపల్లి లో బుధవారం పోస్టరావిష్కరణ చేశారు . ఈ సందర్భంగాఆర్ శివలింగం ప్రసంగిస్తూ, నిజమైన ఒక కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి అన్ని కమ్యూనిస్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని ఆయన



పిలుపునిచ్చారు. ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరా డటానికి దేశవ్యాప్తంగా ఒక శక్తివంతమైన సైద్ధాంతిక,రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. ఇండియా మార్క్ నాజీ శక్తుల్ని తుత్తునియలు చేయడానికి ముందుకు రావాలని పాసిస్ట్ వ్యతిరేక వ్యతిరేక శక్తులకు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీలైతే బిజెపి ఆర్ఎస్ఎస్ సాంగ్ పరివారిని చేయడానికి పట్టుదలతో ఉన్నారో అటువంటి శక్తులను ఉద్యమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఐక్యం చేస్తుందని ఆయన అన్నారు. ఈ పోరాటాలు నయాబజార్ వాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలతో విడదీయరాన్ని సంబంధాన్ని కలిగి ఉంటాయని ఈ పోరాటాల విజయాలే ప్రజాస్వామ్యత స్వతంత్ర సంపన్నవంతమైన సోషలిస్టు ఇండియాకు మార్గం సగమం చేస్తాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొమ్ము రోశయ్య నిమ్మల జానయ్య అద్దంకి సత్యం రాయబారపు వీ రయ్య, రాయబారపు వెంకయ్య, రాయబారపు ప్రకాష్ రావు నిమ్మల సైదులు, లాజరు, గట్టిగుండ్ల యాకోబు, పులిపాటి నవీన్ పులిపాటి సీతారాములు, చెరుకుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**అనంతరం బాధితుల నుంచి వినతుల స్వీకరణ**
**వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశం**

కూసుమంచి పిబ్రవరి28 ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం చెందిన కళ్యాణలక్ష్మి



పథక లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం కింద 19 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116ల చొప్పున చెక్కులను అందజేసినట్లు అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.అనంతరం తీర్థాల, కూసుమంచి శివాలయం జాతరకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామప్రసాద్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఎడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ అధికారులు, నాలుగు మండలాల ఎంపీడీవోలు, తాసిల్దార్లు, విద్యుత్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల ప్రజలకు, రోగులకు విశ్వాసం కల్పించాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి :

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని బుధవారం కలెక్టర్ పి వి గౌతమ్ ఆకస్మిక తనిఖీ చేశారు వైద్యశాలలోని అన్ని గదులను ఆయన పరిశీలించారు. ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలు, ఆయుష్ సెంటర్లో అందిస్తున్న సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వైద్యశాలపై ప్రజలకు రోగులకు విశ్వాసం కలిగించే విధంగా ఉండాలని ప్రసవాల సంఖ్య పెంచాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు.



## ఘనంగా టైలర్స్ డే

కల్లూరు ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):

కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హౌ జన్మదినం సందర్భంగా బైర్ల కాంతారావు,మద్రేల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం కల్లూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి,ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేసుకుని అక్కడే నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని నూతన అధ్యక్షుడిగా రామవరపు వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా.షఫీవలీ, కోశాధికారిగా నాగిరెడ్డి ఉపాధ్యక్షులుగా కోట సరోజ,యండి నాజ్ షరీఫ్,గౌరవ అధ్యక్షులుగా బైర్ల కాంతారావు.ముఖ్య సలహాదారులుగా మద్రేల శ్రీనివాసరావు.గట్ల మహేష్. జాయింట్ సెక్రెటరీ గా ఉస్సేన్.ఉబ్బన మోహన్,ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గట్ల వెంకటేశ్వరరావు. మేకల స్వామి దాస్.షాహీద్. వెంకటనారాయణ.కె.శ్రీను రహీం రాంబాబు నాగేశ్వరరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బాలిక అథ్లెట్‌కు 25 వేల చెక్కు అందించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన అథ్లెట్ సఫావాట్ రాజేశ్వరి కి 25 వేల చెక్కును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



అందజేశారు. మండల కేంద్రంలో జరిగిన సంతు సేవాలాల్ 285 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న మరి బాయ్ తండా కు చెందిన గిరిజన బాలిక సఫావట్ రాజేశ్వరి కి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఈ చెక్కు అందజేశారు. అట్లెట్ సఫావట్ రాజేశ్వరి ఇటీవల జరిగిన జాతీయస్థాయి రన్నింగ్, లాంగ్ జంప్, షార్ట్ పుట్ లలో ఉత్తమ ప్రతిభను కనబరిచిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## రాష్ట్రంలో మండే ఎండలు

**బుధవారం నుండి పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**
**వెల్లడించిన హైదరాబాదు వాతావరణ శాఖ కేంద్రం**

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్ బందెల రాజశేఖర్
ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 28

రాష్ట్రంలో బుధవారం నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. రెండు రోజుల నుండి డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు వెల్లడించింది. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని పేర్కొన్నది.మరోవైపు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమూ ఉన్నదని తెలిపింది. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు, రాత్రి 20 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలో గాలులు గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వీస్తున్నాయి. పశ్చిమ తెలంగాణలో వేడి ఎక్కువగా ఉంటుందని, హైదరాబాద్‌లోనూ ఎండలు అధికంగానే ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే ఐదురోజులపాటు రాయలసీమలో వేడి వాతావరణం ఉంటుందని తెలిపింది.

## మౌలాలిలో విషాదం..

**సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని కుమారుడు ఆత్మహత్య**
**షాక్ కు గురై తల్లి మృతి**

మల్కాజిగిరి, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): మౌలాలి లో విషాదం నెలకొంది. అనుమానస్పద స్థితిలో తల్లి, కుమారుడు చనిపోయారు.మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన పూర్వపరాలిలా ఉన్నా యి. పోలీసుల కథనం ప్రకారం...మౌలాలి ఈస్ట్ ప్రగతి నగర్ కు చెందిన మెరుగు బిక్షపతి కుమారుడు మేరుగు శ్రీధర్ గౌడ్



(48) వాటర్ ప్లాంట్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య భర్తల నడుమ మనస్పర్థలు కారణంగా వేర్వేరుగా ఉంటున్నారు. వీరి విడాకుల పిటీషన్ కోర్టులో నడుస్తోంది. కాగా, శ్రీధర్ గౌడ్,తన కుమారుడు , కూతురు తో కలిసి తన ఇంట్లోనే వేరుగా ఉంటున్నారు. వచ్చే నెలలో వీరి విడాకులపై కోర్టు తీర్పు వెలువడే అవకాశం ఉంది. దీంతో మనస్థాపానికి గురైన శ్రీధర్ గౌడ్ బుధవారం తన గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డు.ఇదిలా ఉండగా అదే ఇంట్లో వేరుగా ఉంటున్న అతని తల్లి మెరుగు విజయ (73) మృత దేహం కూడా మృతుని బెడ్ రూమ్ లో నేలపై పడి ఉంది. ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కొడుకు శవాన్ని చూసిన తల్లి షాక్‌కు గురై చనిపోయి ఉండ వచ్చునని పోలీ సులు భావిస్తున్నారు. విగత జీవులై పడి ఉన్నారు. మృతుడి కుమార్తె డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే మల్కాజిగిరి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## పేకాట స్థావరాలుగా ఫామ్ హౌస్ లు...

**దాడులు నిర్వహించిన ఎస్ఓటి పోలీసులు...**

పరిగి, ఫిబ్రవరి 28: (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కేంద్రం సమీపంలోని మంగళవారం



అర్ధరాత్రి ఓ ఫామ్ హౌస్ లో ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. ఫామ్ హౌస్ లో తనిఖీ చేయగా పేకాట ఆడుతున్న యుండి అజీం, విక్రం అహమద్, అబ్దుల్ బషీద్, నవాజ్ రెడ్డి, అన్వర్ ఖాన్, బోయిని రమేష్, యుండి హకీం, అమీర్ అలి, కె. అమరేందర్ మొత్తం 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 50,990 నగదు,10 సెల్ ఫోన్లు, 3 కార్లు, 3 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకుని వారి పై కేసు నమోదు చేసినట్లు చేన్గోముల్ పోలీసులు తెలిపారు.

# ఈ రోడ్లపై నిర్లక్ష్యమేలా...?

## అధ్వానంగా మారిన రోడ్లతో ... ప్రజల ఇబ్బందులు

## ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు.. రోడ్ల నిర్మాణం మరిచారు

మౌలాలి, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): పలు ప్రాంతాల్లో గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు నోటి ఫికేషన్ వస్తుందని హడా విడిగా కొబ్బరి కాయలు కొట్టి ఆర్భాటంగా శంకుస్థాపన చేసిన

**మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ప్రధానంగా ఆర్టీసీ కాలనీ, షఫీనగర్,గణేష్ నగర్, మారుతీ నగర్,చందాబాగ్, గాయత్రీనగర్ లలో రోడ్లు కంకర తేలి,గుంతలు పడి వాహనదారుల రాక పోక లకు తీవ్ర అసౌకర్యంగా మారింది. హనుమాన్ నగర్ లో గత ఏడాది అప్పటి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసిన రోడ్ నిర్మాణ పనులు నేటికీ అలాగే ఉంది.సగం వేసి ,మిగిలిన సగం రోడ్డు వేయకుండా అలాగే వదలి వేశారు. రోడ్ల నిర్మాణం, మరమ్మ తు పనులు అటు ఆయా ప్రాంతాల్లో అధికారులు, పాలకులు,ఇటు కాంట్రాక్టర్లు పూర్తిగా మరచి పోయారని స్థానిక ప్రజలు నుంచి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.**

పనులు నిలిచి పోయి, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఎన్నికలు ఫలితాలు వచ్చి, కొత్త సర్కార్, కొత్త ఎమ్మెల్యే వచ్చి రెండు నెలలు విజయవంతమైన పాలన పూర్తి చేసుకున్నా, కనీసం రహదారుల మరమ్మత్తు చేపట్టడం లేదని,వీరికి తమ స్వంత పనులపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్య ల పరిష్కారంలో లేకుండా పోయిందని స్థానిక ప్రజ లు బహిరంగంగానే తమఅసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.నిధులు మంజూరై శంకుస్థాపన జరిగిన రోడ్ల నిర్మాణం నిలిచి పోయినా కూడా పట్టించుకునే నాధుడే లేడు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారులు పట్టింపు లేని కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు (సెకండ్ బస్టాప్) వద్ద రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి వెళ్ళా రు. దీంతో కాంట్రాక్టర్ ఈ రోడ్డును తవ్వి అసంపూ ర్తిగా వదలి వేశారు. ముఖ్యంగా ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు కావడం, దీనిని తవ్వి పోసి నెలల తరబడి అలాగే వదలి వేయడంతో వాహన దారుల ఇబ్బందులు అన్ని ఇన్నీ కావు. గతంలో కోఠి, తార్నాక, జెడ్ టీఎస్,తిరుమల్ నగర్ ల మీదుగా ఆర్టీసీ కాలనీ వరకు నడిపిన 3వ



నెంబర్ బస్సు,అలాగే సికింద్రాబాద్,మల్కాజిగిరి, ఆనంద్ బాగ్, ఆర్టీసీ కాలనీ, షఫీనగర్, భరత్ నగర్, ఏఎస్ రావు నగర్ , ఈసీఐఎల్ వరకు నడిపి న 16 ఆర్ ఆర్టీసీ బస్సుల రాక పోకలను నిలిపి వేశారు. రోడ్లు నిర్మాణం చేపట్టక పోవడంతో అటు వాహనదారులు, ఇటు ఆర్టీసీ బస్సులు లేక సమీ ప కాలనీలు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మల్కాజిగిరి నుంచి మౌలాలికి వెళ్ళాలంటే 16 ఆర్ ఆర్టీసీ బస్సు ప్రయాణీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు నత్త నడక కారణంగా గత రెండు, మూడు సంవత్స రాలుగా ఈ మార్గంలో నెలల తరబడి ఆర్టీసీ బస్సులు నిలిచి పోయి ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఆటోలను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఈ రోడ్ల మార్గంలోని సమీప కాలనీలు, బస్తీలలో ప్రైవేటు పాఠశాలలు, దేవాలయాలు అధికంగా ఉండటంతో కంకర తేలి, గుంతలు పడిన రోడ్లు పై ప్రయాణం అంటేనే వాహ న చోధకులు హడలెత్తి పోతున్నారు. పాఠశాలల కు విద్యార్థులను తీసుకు ని వెళ్ళాలన్నా, తిరిగి ఇంటికి చేరాలన్న అధ్వా నపు రోడ్లపై రాకపోకలకు తల్లిదండ్రులు భయపడి పోతున్నారు. ఇకనైనా అధికారులు, పాలకులు స్పందించి రోడ్ల నిర్మాణం, మరమత్తులపై దృష్టి సారించాలని వాహన దారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**అధ్వానపు రోడ్లతో ఇబ్బందులు : ఎస్.కృష్ణ**

అసంపూర్తిగా వదలి వే సిన రోడ్లతో స్థానికంగా ఉండే మా అందరికి ఎంతో ఇబ్బంది కలుగు తోంది. పిల్లలను పాఠశా లలకు తీసుకుని వెళ్లా లంటే మరింత అసౌకర్యం కలుగుతుంది. గుంతలు పడిన అధ్వానపు రోడ్లపై, వేగం అదుపు తప్పి వాహ న దారులు కింద పడి గాయాల పాలైన సంఘట నలు అనేకం ఉన్నాయి. ఆర్టీసీకాలనీ, షఫీనగర్ మెయిన్ రోడ్డులో నిర్మాణ పనులు నిలిచి పోయిన కారణంగా నెలల తరబడి ఆర్టీసీ బస్సులు రావడం లేదు. ఇకనైనా ఈ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి, ఆర్టీసీ బస్సు సౌక ర్యం కల్పించాలని కోరుతున్నాం.

**జీహెచ్ ఎంసీ కౌన్సిల్ సమావేశంలో గళం విప్పా : కార్పొరేటర్ గున్నాల సునిత యాదవ్**

మౌలాలి లోని పలు కాలనీలలో అధ్వాన్నంగా మారిన రోడ్ల సమస్యలను జీహెచ్ ఎంసీ కౌన్సిల్ సమావేశంలో గళం విప్పానని కార్పొరేటర్ గున్నాల సునిత యాదవ్ తెలిపారు. జీహెచ్ ఎంసీ కమిషనర్ ను కలిసి వినతి పత్రాలు అందచే శానని



చెప్పారు.ఆర్టీసీ కాలనీ, హనుమాన్ నగర్ తదితర ప్రాంతాలలో శంకుస్థాపన చేసిన రోడ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించక పోతే జీహెచ్ ఎంసీ జోనల్ , సర్కిల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేస్తానని ఆమె హెచ్చరించారు.

## విద్యార్థినీ విద్యార్థులు మానసిక ఒత్తిడులకు లోనుకాకుండా వారిని మానసికంగా స్థిరంగా దృఢంగా ఉండేలా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ విద్య నభ్యసించే విద్యార్థినీ,విద్యార్థులు మానసిక ఒత్తిడులకి లోనుకాకుండా వారిని మానసికంగా స్థిరంగా, దృఢంగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ హాస్టళ్ల విద్యార్థినీ, విద్యార్థులలో ఆత్మహత్య ప్రయత్నాలను నివారించుట, మానసికంగా కృంగి పోకుడా మానసిక స్థైర్యాన్ని ప్రోత్సహించడానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారులకు ఒక రోజు శిక్షణా, అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్లో ఉంటున్న పిల్లలు మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుంది కనుక వాటిని నివారించడానికి పాటు పడాలని ఉద్బోధించార. చదువులో వెనుకబడిన విద్యార్థులకు వత్తిడి లేకుండా వారిని ప్రోత్సహించి చదివించాలన్నారు.

పిల్లలు విద్యలో రాణించగలరా లేదా వారికి చదువులలో కాకుండా ఇతర రంగాలలో ఆసక్తి ఉందో గుర్తించాలి, పిల్లలకు విద్య తో పాటు ఆటలు ఆడేలా యోగ, మోటివేషన్, తరగతుల ద్వారా వారిని ప్రోత్సాహించాలన్నారు. పిల్లలు ఏదైన మానసికంగా ఇంటి పరంగా సమస్యలతో బాధపడుతుంటే వారిని వ్యక్తిగతంగా పిలిచి మాట్లాడాలి వారికి స్వేచ్ఛ ను కల్పిస్తూ వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు.

పిల్లలను అందరిలో పొగడాలి తప్పు చేస్తే లోపల తిట్టాలి, వారిని మానసికంగా ప్రోత్సహించేలా చేయాలని తెలియజేశారు. హాస్టళ్లకు తల్లిదండ్రులు కాకుండా ఇతర వ్యక్తులు ఎవరైనా వస్తే వారిపై నిఘా పెట్టాలన్నారు. అన్ని హాస్టల్లో టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, సీసీ కెమెరాలు లేనట్టాయితే సదుపాయాల కోసం పై అధికారులకు తెలియజేస్తే మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మనస్తత్వవేత్త డాక్టర్ పి. లక్ష్మణ్ మాట్లాడుతూ శారీరక రోగానికి



మనం ఎంత ప్రాధాన్యత ఇస్తామో మానసిక రోగానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులకి అవగాహనా కల్పిస్తూ.. ఆత్మహత్యలకు ప్రేరేపించే గల కారణాలు, మానసిక ఆరోగ్యం, మానసిక స్థితి సరిగ్గలేని వారిపై, స్ట్రగ్లింగ్ జోన్, క్వాలిటీ ఆఫ్ లైఫ్, మానసిక వ్యాకులత, అనే అంశాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో మహబూబ్ నగర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డి.డి. పాండు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారులు యు. రామ్ లాల్ (నాగర్ కర్నూల్), సరోజ (గద్వాల), ఏ . సుషిత (వనపర్తి) ఉమ్మడి జిల్లాల సహాయ సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారులు,వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## మారుమ్రోగిన అయ్యప్ప స్వామి అఖండ భజన

**ముఖ్య అతిథిగా అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజు దేష్ పాండే , కార్యదర్శి ప్రేమ్ గాంధీ**
**స్వామి పూజకు సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు**

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ లో మార్మోగిన అయ్యప్ప స్వామి అఖండ భజన అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు సీమ నరేందర్ ఆధ్వర్యంలో ఉదయం తెల్లవారుజామున 5 గంటల కు ప్రారంభం అయ్యి రాత్రి తొమ్మిది గంటలకు అయ్యప్ప స్వామి పడి



పూజ కార్యక్రమాలు జరిగాయి.

అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లో 49 బుధవారాలు ఇంటింటా భజన మన ఇంట్లో భజన పూర్తి చేసి నేడు 50 వ బుధవారం కొత్త గంజి ఓవర్ బ్రిడ్జి దగ్గర లోని నీలకంఠేశ్వర స్వామి వారి ఆడిటోరియం లో ఘనంగా నిర్వహించారు. నేటి బుధవారం ఉదయం 5 గంటలకు కాషాయ ధ్వజారోహణ తో ప్రారంభమై ,5.20 నిమిషాలకు గోపూజ, 5.40 నిమిషాలకు అఖండ జ్యోతి ప్రజ్వలన 6 గంటలకు "" నీ గానమే నా ప్రాణం "" తో అఖండ భజన లో అయ్యప్ప స్వామి గురుస్వాముల పాటల తో స్వామి వారినీ ఆరాధించారు. స్వామి ఆరాధనలో ప్రతి సంవత్సరం మాల ధారణ చేసే అయ్యప్ప స్వాములు భక్తులు చిన్నారులతో స్వామి పారాయణం లో పారవశ్యంతో నాట్యం చేశారు. చివరగా అయ్యప్ప స్వామి పడి పూజ లతో అఖండ అయ్యప్ప భజన పూర్తి చేశారు. ఈ అఖండ భజన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే గురు స్వామి , జాతీయ కార్యదర్శి ప్రేమ్ గాంధీ, పి అర్ వో హరి నారాయణ లు పాల్గొని పాటలు పాడుతూ అయ్యప్ప స్వాములను అలరిస్తూ భక్తులకు అయ్యప్ప స్వామి ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ రాజకీయ నాయకులు భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ , మిథున్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొని అయ్యప్ప స్వాముల అక్కడ అఖండ భజన ను ఆస్వాదించారు . స్వాముల తో కలసి కాసేపు స్వామి భజన చేశారు . అనంతరం ఈ పూజ లో పాల్గొన్న గురు స్వాములను , పూజకు సహకరించిన దాతలకు , 50 బుధవారాలు ఇంటింట భజన మా ఇంట్లో భజన పూజలు జరిపించిన స్వాములకు అఖిల భారతం భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఘనంగా శాలువా తో సన్మానించి షీల్డ్ లను ప్రసాదించారు. ఈ పూజకు అందరు నిర్విరామంగా పాటలు పాడి భక్తులను అలరించిన స్వాములకు ప్రత్యేకంగా సత్కరించారు. పూజలో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పూజకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రికి మళ్ళీ అల్పాహారం ఏర్పాటు చేశారు . ఎక్కడ చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కి భక్తులు ప్రజలు కాలనీ వాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జనార్దన్ , శర్మ , మనోహర్ , ఆరేళ్ల రమేష్ , కాళ్ళ చంద్రయ్య ,చింత నారాయణ, కోట్ల బాలయ్య , నాగభూషణం, భాను, రఘురాం గౌడ్, ఎదిరే ప్రమోద్, కొండల్, సత్యం సతీష్, యాదయ్య, వెంకటరమణ కిషోర్ చంద్రయ్య ,మెట్టుకాడి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తోంది

**-కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్**

మౌలాలి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) : వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుం దని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్ అన్నా రు. బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ లో ప్రిన్సిపల్ రేష్మ బేగం ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వ హించారు. ఈ ప్రదర్శ నలో విద్యార్థులు ఏర్పా టు చేసిన వివిధ ఎగ్జిబిట్స్ ఆహుతులను అందరినీ ఆలోచింప చేశాయి. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన కార్పొరేటర్ మాట్లాడు తూ..





ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు పాఠశాలలో నిర్వహిస్తుంటే విద్యార్థు లలో ఆలోచన శక్తి మరిం త పెరుగుతుందన్నారు. తద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభ పాఠవాలు వెలుగులోకి వస్తాయ న్నారు. విద్యార్థులకు ఆసక్తిగల రంగాలను గుర్తించి ఆ దిశగా ప్రోత్స హిస్తే ఆశించిన మంచి ఫలితాలు వస్తాయన్నా రు. ఇంత మంచి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహిం చిన పాఠశాల ప్రిన్సిపాల్ ను, సైన్స్ టీచర్స్ ను , మంచి ఎగ్జిబిట్స్ రూపొందించిన విద్యా ర్థుల ప్రతిభను చూసి అబ్బుర పడిన కార్పొరే టర్, ప్రత్యేకంగా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రేష్మ బేగం, సైన్స్ టీచర్స్ తరుణ్మం, సంతోషిణీ,అఫ్రీన్ నాజ్, ఐశ్వర్య, స్టాఫ్ పి.భవ్య, కీర్తి, విద్యార్థులు, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రికెట్ క్రీడల్లో ఆకర్షితులు కావాలి

మోమిన్ పేట్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి) యువత క్రికెట్ క్రీడలకు ఆకర్షితులు కావాలని యూసుఫ్ యు న్యూస్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో అన్ని క్రీడ



రంగాల్లో రాణించడం అభినందనీయమని అన్నారు సంగారెడ్డి స్టేడియంలో మోమిన్ పెట్ క్రికెట్ జట్టు సదాశివపేట క్రికెట్ జట్టు హెూరా హెూరి క్రికెట్ పోటీ నిర్వహించారు సంగారెడ్డి స్టేడియంలో షాగౌస్ దా బా వారి సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారుమోమిన్ పెట్ జట్టు సదాశివ పెట్ సల్మాన్ సిసి జట్టు క్రికెట్ పోటీలో ఉండగా మోమిన్ పే ట్ వారియర్స్ గెలుపొందా రు గెలుపొందిన వారికి దాత యూసుఫ్ యూ న్యూస్ చేతుల మీదు గా కప్పు బహుమతి బహుకరించి యువత క్రీడల్లోముందుకు రావడం పట్లఅభినందించారు ఈ కార్యక్రమంలో యూసుఫ్ యూ న్యూస్ బెస్ట్ బ్యాట్స్మెన్ అమీర్ బెస్ట్ బ్యాలెన్స్ ముజామిల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967